గోలకొండ పత్రిక చందా రేట్లు
సంవత్సరమునకు ... రు. 27/-
అర్ధ సంవత్సరమునకు ... రు. 14/-
మూడు నెలలకు ... రు. 7/-
ఒక పత్రిక వెల 7 నయా పైసలు.
మూడు నెలలకు తక్కువ కాలము చందా తీసుకోనబడదు.
మేనేజరు,
గోలకొండ పత్రిక.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 36 : : హైదరాబాద్, మంగళవారం 7-2-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

చైనా-పాక్ సరిహద్దు; స్పష్టీకరణకై ఇండియా లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఈమధ్య చైనాప్రభుత్వం పాకిస్తాన్ ప్రభుత్వంతో తమ ఉభయ దేశాల సరిహద్దు స్పష్టీకరణకు పూనుకోడానికి అంగీకరించినట్లు పాక్ మంత్రి మంజూర్ ఖాదిర్ ప్రకటించి ఉన్నాడు. ఆజాద్ కాశ్మీర్ ప్రాంతానికి చెందినభాగం చైనాతో పాకిస్తాన్‌కు సరిహద్దులేనే లేదు. జమ్ము-కాశ్మీర్ అంతటా చైనా ఇండియాదే సార్వభౌమాధికారం కాబట్టి ఈప్రకటన అంతర్యాన్ని తెలుపాల్సిందిగా భారతప్రభుత్వం పాకిస్తాన్‌ను కోరింది, జవాబు ఇంతవరకూ రాలేదు.

సాంకేతిక విద్యా సంస్థల్లోని బోధకులకు వేతనాల హెచ్చింపు

యు.పి. శాసనసభల బడ్జెట్ సమావేశం

ప్రతిపక్షాల బాయ్‌కాట్

లక్నో, ఫిబ్రవరి 6

ఉత్తర ప్రదేశ్ ఉభయ శాసనసభల బడ్జెటు సమావేశాన్ని గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు నేడు ప్రారంభించినప్పుడు శాసనసభల ప్రతిపక్షాలన్నీ పూర్తిగా బాయ్‌కాట్ చేసినవి.

గవర్నర్ తమ ప్రసంగాన్ని ప్రారంభించే ముందు సోషలిస్టు పక్ష నాయకుడు రాజ్‌నారాయణసింగ్ ఆక్షేపణ సూచకంగా వాకౌట్ చేశాడు. బ్రిటిష్ రాణి రాక సందర్భంగా అధికంగా ఖర్చుచేయబడినదని, కోర్టుల్లోను ప్రభుత్వ కార్యాలయాల్లోను ఇంగ్లీషు ఇంకా అధికార భాషగానే కొనసాగుతున్నదని ఈతను తమ పక్షం వాకౌట్‌కు కారణాలుగా పేర్కొన్నాడు.

ప్రధాన ప్రతిపక్షాలగు ప్రజాసోషలిస్టులు, జనసంఘం, కమ్యూనిస్టులు, స్వతంత్రపార్టీవారు నేటి శాసనసభల సంయుక్త సమావేశానికి హాజరుకాలేదు. కాంగ్రెస్ శాసనసభలో గూడ చాలా స్థానాలు ఖాళీగా ఉన్నవి. యు. పి. దిగువ శాసన సభలో 180 మంది ఎగువ శాసనసభలో 59 మాత్రమే బడ్జెట్ సమావేశ ప్రారంభానికి హాజరయినారు. ఉభయ సభలలో కాంగ్రెస్ పార్టీ బలం 377.

బడ్జెట్ సమావేశ ప్రారంభానికి ముందు ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశమైనది. పార్టీ నాయకుడు సి. బి. గుప్త అభినందనకై ఏర్పరచబడిన ఈ సమావేశానికి 275 మంది సభ్యులుమాత్రమే హాజరయినారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు త్రిలోకసింగ్ గవర్నర్‌కు వ్రాసిన లేఖలో గడచిన కొన్ని మాసాలలో జరిగిన రాజ్యాంగ ఉల్లంఘన చర్యల పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వం నిర్వహింపబడటం లేదని విమర్శించారు. ఈ బడ్జెటు సమావేశానికి హాజరయిన సభ్యులను బట్టే ముఖ్యమంత్రి ఎందరి విశ్వాసాన్ని చూరగొంటున్నది విదితం కాగలదని, ప్రజల అభిమానాన్ని చూరగొన్న సరియైన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం జరుగలేదని ఈ లేఖలో త్రిలోకసింగ్ పేర్కొన్నారు.

జన సంఘ నాయకుడు తమ పక్షం ఈ సమావేశాన్ని ఎందుకు బాయ్‌కాట్ చేసిందో తెల్పుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఆ ప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహింప బడుతున్నదని వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు హైకమాండు తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: యు. పి. శాసనసభల ప్రారంభ సమావేశానికి యీ వేళ చాల మంది కాంగ్రెసువారు హాజరుకానందుకు కాంగ్రెసు హైకమాండు వర్గాలు తీవ్రతను వెల్లడించాయి. మునుపటి మంత్రివర్గ పక్షంవారి నిర్ణయాన్నిబట్టి యీ గైర్‌హాజరీ జరిగిఉంటే తీవ్ర విషయమేనని ఒక ప్రతినిధి అన్నారు. ఫిబ్రవరి 18, 19 తేదీల్లో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో యు. పి. వ్యవహారాలు చర్చకు రాగలవట. అప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్‌లు పిలిపించబడుతారనుకుంటున్నారు.

మద్రాసు రాష్ట్రం పేరు మార్పు

మంత్రివర్గం గాని కాంగ్రెస్ పార్టీ గాని ఇంకా ఆలోచించ లేదని శ్రీ కామరాజ్

మధురై, ఫిబ్రవరి 6

మద్రాసు రాష్ట్రంపేరు తమిళనాడుగా మార్చే ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం యింకా ఆలోచించ లేదని ప్రధానమంత్రి లేక వెంటనే నిర్ణయం తీసుకొన వలసినదిగా కూడా భావించడం లేదని మంత్రివర్గం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ లేక కాంగ్రెసు పార్టీ స్థాయిలో ఈ అంశం ఆలోచింపబడలేదని మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ తెలిపారు.

డేనిష్ నౌక ముంపు

టోకియో, ఫిబ్రవరి 6

డేనిష్ నౌక "లాస్టు మార్స్క్" అమెరికన్ ఫైటర్ నౌకతో ఢీకొని సముద్రంలో మునిగిపోయినది.

ఈ నౌక యొక్క సిబ్బంది 43గురు రక్షింపబడినారు; కాని 6 గురికి గాయాలు తగిలినవి.

ఫిబ్రవరినుండి అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

వరంగల్లులో విద్యామంత్రి వెల్లడి

వరంగల్, ఫిబ్రవరి 6

ఇంజనీరింగు కళాశాలల్లోను, పాలిటెక్నిక్‌లలోను బోధకులకు వేతనాలను హెచ్చించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పదవులకు మంచి సమర్థులను ఆకర్షించే నిమిత్తం తీసుకోబడిన యీ నిర్ణయం యీ నెల నుండే అమల్లోకి తేబడగలదు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు యీ వేళ వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాన్ని ప్రకటించారు.

సాంకేతిక కోర్సులకు సంబంధించి ఒకే పాఠ్యప్రణాళికను రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు తయారు చేసినందుకు విద్యామంత్రి తమ హర్షం వెల్లడించారు. ఈ విధంగానే సాంకేతిక విద్యాసంస్థల్లోకి అడ్మిషన్ల నిమిత్తం కూడా ఒకే రీతి నిబంధనల్ని మూడు యూనివర్శిటీలు ఏర్పరచుకుంటే మంచిదని శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

శ్రీమతి సుచేతా కృపలానీ హైదరాబాదు రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఉత్తర ప్రదేశ్ ప్రణాళిక కార్మిక శాఖల మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ యీ నెల 12న మద్రాసునుంచి హైదరాబాద్ వచ్చి మరుసటి దినం ఢిల్లీ వెళ్ళుతారు.

శ్రీమతి సుచేత 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు గాంధీజ్ఞాన మందిర్, గాంధీభవన్‌లలో జరిగే బహిరంగ సభలలో కస్తూరిబా ట్రస్టు సాంఘిక సేవలను గురించి ఉపన్యసిస్తారు.

శ్రీమతి కృపలానీ గతంలో అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శినిగా వుండటమేకాక బాపూజీ నాయకత్వాన సాగిన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రగణ్యయని పాఠకులకు విదితమే.

కటాంగాబొగ్గుగని పట్టణంపైదాడి

ఎలిజబత్‌విల్లి, ఫిబ్రవరి 6

కటాంగారాష్ట్రంలోని బొగ్గుపట్టణమగు జాన్సాపై 8 గంటల పాటు బాలూబా తెగలవారు దాడి చేశారు. ఈ ఘర్షణలో ఉభయపక్షాలవారుపలువురు నిహతులయినారు. బాలూబా తెగలవారికి ఆధునికమైన ఆయుధాలు మందుగుండు సామగ్రికలవు.



రాష్ట్ర ప్రణాళికా మంత్రి శ్రీపిడతల రంగారెడ్డి ఫిబ్రవరి 8 న ఆలేరులో పంచాయతీ సమితికి ప్రారంభోత్సవం జరుపుతూ ప్రసంగించినప్పటి దృశ్యం.

ప్రత్యేకతల వల్ల ఏమి లాభించిందో తేల్చాలి

అందుకు ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని హరిజన గిరిజన శాసన సభ్యులసభ తీర్మానం

హైదరాబాదు, ఫిబ్రవరి 6

గత పదేళ్ళుగా కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వాలు హరిజనులకు చూపుతున్న ప్రత్యేకతలు రక్షణలవల్ల ఎంత మేలు చేకూరిందో తేల్చేందుకు ఒక ఉన్నతాధికార సంఘాన్ని వేయాల్సిందిగా కేంద్రాన్ని కోరుతూ అఖిలభారత హరిజన గిరిజన శాసన సభ్యుల సమావేశంలో తీర్మానించారు. ప్రభుత్వం ఇవ్వదలిచిన ప్రత్యేకతల్ని ఆయా ప్రజలకు పూర్తి ప్రయోజనకరంగా ఉండేట్లు ఎలా అమలు పరచాలన్న విషయం కూడా యీ ఉన్నతాధికార సంఘం సూచించాలని తీర్మానంలో ఉంది.

రాష్ట్ర ప్రభుత్వాలు వీలైనంత త్వరలో భూసంస్కరణలుప్రవేశపెట్టాలనికూడా నేడు హరిజనగిరిజన శాసన సభ్యుల మహాసభ వారుతీర్మానించారు. భూసంస్కరణలవల్ల మిగిలే భూమిని హరిజన గిరిజన ప్రాధాన్యంతో భూములేనివారికి పంచాలని కోరబడింది. సేద్యయోగ్యమైన ప్రభుత్వ భూముల్ని షెడ్యూల్డు కులాలు తెగలవారు ఎక్కువగాఉన్న భూములేని వ్యవసాయ కూలీలకు ఇవ్వాల్సిందిగా తీర్మానంలో అభ్యర్థించబడింది.

కేంద్రంలో గిరిజన సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసి దానిని గిరిజనుని అధీనంలో ఉంచాలని కోరుతూకూడా తీర్మానం చేశారు.

ప్రీ మెట్రిక్ తరగతుల్లోని హరిజన గిరిజన విద్యార్థులకు ఉచారంగా ఎక్కువ నిబంధనలు లేకుండా స్టయిపెండ్లి వ్వాలనీ మెట్రిక్ అనంతర తరగతుల్లోనివారు అందరికీ స్టయిపెండ్లి వ్వాలనీ తీర్మానించబడింది. తాలూకాకేంద్రంలోను పారిశ్రామిక ప్రాంతాల్లోను కేవలం హరిజనులకై సాంకేతిక శిక్షణ సంస్థ లేర్పాటు కావాలనీ ప్రభుత్వ గ్రాంటు పొందుతున్న ప్రయివేటు విద్యా సంస్థల్లో హరిజనులకు ఏమీ ఫీజులు లేకుండా చేయాలనీ మరో తీర్మానం ద్వారా సూచించబడింది. ప్రభుత్వోద్యోగాల్లో హరిజన గిరిజనులకు కేటాయించిన సీట్లకు వారినే ఎన్నుకొనేట్లు శ్రద్ధ వహించాలని కోరబడింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హరిజనుని ఎన్నుకొన్నందుకు రాష్ట్ర ప్రజల్ని అభినందిస్తూ కేంద్రఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రతిపాదించిన తీర్మానం కూడా ఆమోదించబడింది.

అధికవ్యవసాయానికి మూడు పద్ధతులు

రాజేంద్రనగర్‌లో పరిశోధనాగోష్ఠిని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 6

వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధి అధిక్యములకై విద్య, పరిశోధన, విస్తరణ పద్ధతులను మూడింటిని అమలు జరుపాల్సిందిగా నేడు రాష్ట్రాహార మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి కోరారు.

వ్యవసాయశాఖ అధికారులకు పరిపాలనా వ్యవహారాల్ని నిర్వహించుకోడంలేదా ఋణాలు మంజూరు చేయడంతప్ప వేరే బాధ్యత లేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉందనీ యిది కొంగిస్తూ వ్యవసాయశాఖాధికారులు ప్రజలతో కలిసిమెలిసి వ్యవహరించి వారిదైనందిన సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలనీ ఆయన కోరారు.

ఈ వేళ శ్రీ రామచంద్రా రెడ్డి రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధనా సంస్థవద్ద ఒక పరిశోధనా గోష్ఠికి ప్రారంభోత్సవం జరిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పరిశోధనకు అధిక ప్రాధాన్యం ఉందనీ పరిశోధనలకు తక్షణ ఫలితాలు లేకున్నా కొంత కాలం వేచిఉంటే మంచి ఫలితాలు లభిస్తాయన్నారు.

ఈయేడాది రాష్ట్రానికిఅదనముగా ఉక్కు, ఫెర్టిలైజర్లు సప్లయి చేయడానికి కేంద్రం అంగీకరించినట్లు శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు. కొత్త గూడెం, విశాఖపట్నాల్లో మరో రెండేళ్ళలో పనిప్రారంభించే ఫెర్టిలైజర్ కర్మాగారాలవల్ల మరింత సౌకర్యం లభించి అవసరాలు తీరగలవని ఆయన ఆశించారు.

వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఐ. జె. నాయుడు అధ్యక్షత వహించారు. రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధనా సంస్థలో పనిచేస్తున్న టి. సి. ఎం నిపుణులను ఆయన అభినందించారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి స్వాగతోపన్యాసమిస్తూ నూనె విత్తుల రంగంలో సాగుతున్న పరిశోధనలను ప్రస్తావించారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం ఇక్కడ స్థాపిస్తే పరిశోధనా కృషి ఇనుమడిస్తూందన్నారు. మూడవ ప్రణాళికలో రాయలసీమయందు ఒకవ్యవసాయ యూనివర్శిటీ స్థాపనకు తలంపు ఉన్నట్లు శ్రీ విశ్వనాథరెడ్డి ప్రస్తావించారు. బి. డి. ఓ పర్యవేక్షణకై ఆంధ్రలో జిల్లాను రెండుగా విభజించారనీ యీ పద్ధతి తెలంగాణలో కూడా ప్రవేశపెట్టబడుతుందనీ అన్నారు.

నూనె విత్తుల నిపుణుడు శ్రీ ఎం. సి. నరసింహారావు ధన్యవాదాలర్పించారు.

భద్రత-ఉత్పత్తి సంస్థ

ముఖ్యమంత్రి శంకుస్థాపన

యీ వేళ ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య రాష్ట్రాహార మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో భద్రత-ఉత్పత్తి సంస్థకు శంకుస్థాపన చేశారు. పరిశ్రమల్లో భద్రత, ఉత్పత్తి పద్ధతులపై యీ సంస్థలో కార్మికులకు, పారిశ్రామికులకుకూడా శిక్షణ ఇవ్వబడుతుంది. వర్కర్లకు మేనేజిమెంటు సిబ్బందికి యిందులో శిక్షణఇస్తారు కూడా.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రాష్ట్రంలో పబ్లిక్, ప్రయివేటు రంగాల్లో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నవని ప్రస్తావించారు. కేంద్రం ద్వారాగాని, విదేశాలద్వారాగాని ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైనా పరిశ్రమలు అనేకం ఏర్పాటైతే రాష్ట్రశక్తి సామర్థ్యాలు వినియోగపడాలాయన్న దృష్టితో అందుకుప్రభుత్వం శతవిధాల పనిచేస్తున్నట్లాయన వివరించారు. కార్మికశాఖ కార్యదర్శి శ్రీ వి. రాజేశ్వరరావు స్వాగతోపన్యాసమిచ్చారు. ఫ్యాక్టరీల ఇన్స్‌పెక్టర్ శ్రీ రామ్మూర్తి ధన్యవాదాలర్పించారు.

ఆఫ్రికన్ గుర్రపు జబ్బు

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జనవరి నెల ఉత్తరార్థములో రాష్ట్రములో ఏ జిల్లాలోకూడ ఆఫ్రికన్ గుర్రపు జబ్బు సోకినట్టు వార్తలు లేవు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రాలలో ఇంకా యీ జబ్బు కొనసాగుతున్నట్లు వార్తలు వస్తున్నందువల్లనూ వేసవి ప్రవేశించేతవరకు జబ్బుప్రమాదము తొలగి పోయిందని కొట్టిపారవేయ వీల్లేనందుచేతనూ, వ్యాధి ఆదుపులోకి తీసుకురాబడినప్పటికీ, దీని నివారణకై నియమించిన సంచార దళాలను మరికొంత కాలము కొనసాగించ నిర్ణయించారు.

యు.పి. శాసనసభల బడ్జెట్ సమావేశం

ప్రతిపక్షాల బాయ్‌కాట్

లక్నో, ఫిబ్రవరి 6

ఉత్తర ప్రదేశ్ ఉభయ శాసనసభల బడ్జెటు సమావేశాన్ని గవర్నర్ డాక్టర్ బి. రామకృష్ణారావుగారు నేడు ప్రారంభించినప్పుడు శాసనసభల ప్రతిపక్షాలన్నీ పూర్తిగా బాయ్‌కాట్ చేసినవి.

గవర్నర్ తమ ప్రసంగాన్ని ప్రారంభించే ముందు సోషలిస్టు పక్ష నాయకుడు రాజ్‌నారాయణసింగ్ ఆక్షేపణ సూచకంగా వాకౌట్ చేశాడు. బ్రిటిష్ రాణి రాక సందర్భంగా అధికంగా ఖర్చుచేయబడినదని, కోర్టుల్లోను ప్రభుత్వ కార్యాలయాల్లోను ఇంగ్లీషు ఇంకా అధికార భాషగానే కొనసాగుతున్నదని ఈతను తమ పక్షం వాకౌట్‌కు కారణాలుగా పేర్కొన్నాడు.

ప్రధాన ప్రతిపక్షాలగు ప్రజాసోషలిస్టులు, జనసంఘం, కమ్యూనిస్టులు, స్వతంత్రపార్టీవారు నేటి శాసనసభల సంయుక్త సమావేశానికి హాజరుకాలేదు. కాంగ్రెస్ శాసనసభలో గూడ చాలా స్థానాలు ఖాళీగా ఉన్నవి. యు. పి. దిగువ శాసన సభలో 180 మంది ఎగువ శాసనసభలో 59 మాత్రమే బడ్జెట్ సమావేశ ప్రారంభానికి హాజరయినారు. ఉభయ సభలలో కాంగ్రెస్ పార్టీ బలం 377.

బడ్జెట్ సమావేశ ప్రారంభానికి ముందు ఉదయం 9 గంటలకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశమైనది. పార్టీ నాయకుడు సి. బి. గుప్త అభినందనకై ఏర్పరచబడిన ఈ సమావేశానికి 275 మంది సభ్యులుమాత్రమే హాజరయినారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకుడు త్రిలోకసింగ్ గవర్నర్‌కు వ్రాసిన లేఖలో గడచిన కొన్ని మాసాలలో జరిగిన రాజ్యాంగ ఉల్లంఘన చర్యల పేర్కొన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వం నిర్వహింపబడటం లేదని విమర్శించారు. ఈ బడ్జెటు సమావేశానికి హాజరయిన సభ్యులను బట్టే ముఖ్యమంత్రి ఎందరి విశ్వాసాన్ని చూరగొంటున్నది విదితం కాగలదని, ప్రజల అభిమానాన్ని చూరగొన్న సరియైన వ్యక్తిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం జరుగలేదని ఈ లేఖలో త్రిలోకసింగ్ పేర్కొన్నారు.

జన సంఘ నాయకుడు తమ పక్షం ఈ సమావేశాన్ని ఎందుకు బాయ్‌కాట్ చేసిందో తెల్పుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఆ ప్రజాస్వామికంగా రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహింప బడుతున్నదని వ్యాఖ్యానించారు.

కాంగ్రెసు హైకమాండు తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: యు. పి. శాసనసభల ప్రారంభ సమావేశానికి యీ వేళ చాల మంది కాంగ్రెసువారు హాజరుకానందుకు కాంగ్రెసు హైకమాండు వర్గాలు తీవ్రతను వెల్లడించాయి. మునుపటి మంత్రివర్గ పక్షంవారి నిర్ణయాన్నిబట్టి యీ గైర్‌హాజరీ జరిగిఉంటే తీవ్ర విషయమేనని ఒక ప్రతినిధి అన్నారు. ఫిబ్రవరి 18, 19 తేదీల్లో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో యు. పి. వ్యవహారాలు చర్చకు రాగలవట. అప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్త, మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్‌లు పిలిపించబడుతారనుకుంటున్నారు.

మద్రాసు రాష్ట్రం పేరు మార్పు

మంత్రివర్గం గాని కాంగ్రెస్ పార్టీ గాని ఇంకా ఆలోచించ లేదని శ్రీ కామరాజ్

మధురై, ఫిబ్రవరి 6

మద్రాసు రాష్ట్రంపేరు తమిళనాడుగా మార్చే ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం యింకా ఆలోచించ లేదని ప్రధానమంత్రి లేక వెంటనే నిర్ణయం తీసుకొన వలసినదిగా కూడా భావించడం లేదని మంత్రివర్గం కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ లేక కాంగ్రెసు పార్టీ స్థాయిలో ఈ అంశం ఆలోచింపబడలేదని మద్రాస్ ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్ తెలిపారు.

డేనిష్ నౌక ముంపు

టోకియో, ఫిబ్రవరి 6

డేనిష్ నౌక "లాస్టు మార్స్క్" అమెరికన్ ఫైటర్ నౌకతో ఢీకొని సముద్రంలో మునిగిపోయినది.

ఈ నౌక యొక్క సిబ్బంది 43గురు రక్షింపబడినారు; కాని 6 గురికి గాయాలు తగిలినవి.

ఫిబ్రవరినుండి అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

వరంగల్లులో విద్యామంత్రి వెల్లడి

వరంగల్, ఫిబ్రవరి 6

ఇంజనీరింగు కళాశాలల్లోను, పాలిటెక్నిక్‌లలోను బోధకులకు వేతనాలను హెచ్చించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పదవులకు మంచి సమర్థులను ఆకర్షించే నిమిత్తం తీసుకోబడిన యీ నిర్ణయం యీ నెల నుండే అమల్లోకి తేబడగలదు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు యీ వేళ వరంగల్లులోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ పై విషయాన్ని ప్రకటించారు.

సాంకేతిక కోర్సులకు సంబంధించి ఒకే పాఠ్యప్రణాళికను రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాయాలు తయారు చేసినందుకు విద్యామంత్రి తమ హర్షం వెల్లడించారు. ఈ విధంగానే సాంకేతిక విద్యాసంస్థల్లోకి అడ్మిషన్ల నిమిత్తం కూడా ఒకే రీతి నిబంధనల్ని మూడు యూనివర్శిటీలు ఏర్పరచుకుంటే మంచిదని శ్రీ పట్టాభిరామారావు అన్నారు.

శ్రీమతి సుచేతా కృపలానీ హైదరాబాదు రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 6

ఉత్తర ప్రదేశ్ ప్రణాళిక కార్మిక శాఖల మంత్రిణి శ్రీమతి సుచేతా కృపలానీ యీ నెల 12న మద్రాసునుంచి హైదరాబాద్ వచ్చి మరుసటి దినం ఢిల్లీ వెళ్ళుతారు.

శ్రీమతి సుచేత 12వ తేదీ సాయంత్రం 5 గంటలకు గాంధీజ్ఞాన మందిర్, గాంధీభవన్‌లలో జరిగే బహిరంగ సభలలో కస్తూరిబా ట్రస్టు సాంఘిక సేవలను గురించి ఉపన్యసిస్తారు.

శ్రీమతి కృపలానీ గతంలో అఖిలభారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శినిగా వుండటమేకాక బాపూజీ నాయకత్వాన సాగిన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రగణ్యయని పాఠకులకు విదితమే.

కటాంగాబొగ్గుగని పట్టణంపైదాడి

ఎలిజబత్‌విల్లి, ఫిబ్రవరి 6

కటాంగారాష్ట్రంలోని బొగ్గుపట్టణమగు జాన్సాపై 8 గంటల పాటు బాలూబా తెగలవారు దాడి చేశారు. ఈ ఘర్షణలో ఉభయపక్షాలవారుపలువురు నిహతులయినారు. బాలూబా తెగలవారికి ఆధునికమైన ఆయుధాలు మందుగుండు సామగ్రికలవు.

ఒంగోలు వద్ద శాశ్వతముగా అగ్ని నిర్వాపక కేంద్రము

ప్రభుత్వము వారిని కోరుచూ ఒంగోలు పురపాలక సంఘము వారి తీర్మానం

(మా.వి)

ఒంగోలు, ఫిబ్రవరి 6

పురపాలక సంఘ ఉపాధ్యక్షులు శ్రీ డా॥ చెరువు రామకృష్ణగారి అధ్యక్షతన జరిగిన పురపాలక సంఘ సమావేశములో ఒంగోలు పట్టణములో ఒక శాశ్వతమైన అగ్నినిర్వాపక కేంద్రమును యేర్పరచవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించారు.

"ఈ సమావేశములోనే గ్రంథాలయపు పన్ను, క్రొత్త రేట్ల నవసరించి 8 నయాపైసలనుండి, 4 నయాపైసలవరకు హెచ్చింపు చేస్తూ తీర్మానించిరి.

ఆరోగ్యశాఖ సిబ్బందికి నూతన స్కేళ్ళను అమలుపరచుటకు అనుమతి నిచ్చుటకు, మునిసిపల్ ఛేంబర్స్ అధ్యక్షులతో సంప్రదించుటకు ప్రభుత్వము వారిని కోరుటకు తీర్మానించిరి.

మరియొక తీర్మానములో, సర్వోదయదినము (జనవరి, శ్రీ కృష్ణజయంతి, వినాయకచవితి, మహాశివరాత్రి, వైకుంఠ ఏకాదశి రోజులలో "అహింసా" సిద్ధాంతము ప్రచారము చేయుటకు కౌన్సిల్ వారు తీర్మానించినారు.

సంత్ ఫతేసింగ్ ఢిల్లీ ప్రయాణం

అమృత్‌సర్, ఫిబ్ర 6

అకాలీదళ సీనియర్ ఉపాధ్యక్షుడు సంత్ ఫతేసింగ్ ప్రధాని నెహ్రూతో 8వ తేదీన చర్చల నిమిత్తం యీ ఉదయం కారులో ఢిల్లీకి బయలుదేరారు.

(తొలి వార్త ఒకటి 2వ పేజీలో —సం).

జయ నినాదాలతో 4 వేల మంది అకాలీలు ఆయనకు వీడ్కోలిచ్చారు.

సంత్ ఫతేసింగ్‌తోపాటు ఢిల్లీకి మాస్టర్ తారాసింగ్, హరిచరణసింగ్ ఖుర్దైరాలు కూడా వెళ్ళారు.

పోటీపరీక్షలకై హరిజన విద్యార్థుల తయ్యారీ పథకం

ఆంధ్ర యూనివర్శిటీలో ప్రత్యేక తరగతులకు ఏర్పాట్లు

హైదరాబాదు, ఫిబ్ర 6

షెడ్యూల్డు కులాలు, తెగలకు చెందిన విద్యార్థులు ఐ. ఎ. ఎస్. మున్నగు పోటీ పరీక్షలకు తయారయ్యే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నదని యీ వేళ హరిజన గిరిజన శాసన సభ్యుల సమావేశపు గోష్ఠిని ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ అన్నారు.

ఉత్తరాది యూనివర్శిటీల్లో యీ పథకం క్రింద 75 చేలు ఖర్చుచేయబడుతున్నాయనీ యీ సౌకర్యాలు దక్షిణాదిన కూడా విస్తరించాలని తలపోయబడిందనీ ఆంధ్ర యూనివర్శిటీలో యీ ప్రత్యేక తరగతులకై ఏర్పాట్లు జరుగుతున్నాయనీ కూడా శ్రీ దాతార్ చెల్లడించారు.

హయ్యర్ సెకండరీ పాఠశాలల్లో హరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్పులు' స్టయిపెండ్లకై యీ యేడాది బడ్జెటులో 2 కోట్ల 80 లక్షలు కేటాయించారని కూడా ఆయన చెప్పారు.

బెలూన్‌లద్వారా కాస్మిక్ రేడియేషన్ పరిశోధనలు

హైద్రాబాద్ నగరంనుండి మూడు నెలల పాటు

హైద్రాబాదు, ఫిబ్ర 6

పలుచనిపోలోథిలెన్ ప్లాస్టిక్ ఫిలింతో సిద్ధంచేయబడి హైడ్రోజన్ గ్యాస్ తో నింపబడిన పెద్ద బెలూన్ నిన్న ఉదయము ఉస్మానియా విశ్వవిద్యాలయ మయిదానంలో కొందరు సైంటిస్టులు ఎగురవేశారు. వీరు టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చికి చెందినవారు. వీరికి ప్రొఫెసర్ ఎమ్. జి. కె. మీనన్ నాయకత్వంవహిస్తున్నారు.

ప్రధాని నెహ్రూ రాష్ట్రగవర్నర్ భీమసేన్ సచార్, ముఖ్య మంత్రి డి. సంజీవయ్య వెంట వెళ్ళి ఈ బెలూన్ ఆకాశంలోకి ఎగురవేయ బడుతుండగా చూచారు. ఇట్టి బెలూన్‌లుకాస్మిక్ రేడియేషన్ పరిశోధనలకై ఎగురవేయ బడుతున్నవి. ఫిబ్రవరినుండి ఏప్రిల్ ఆఖరులోగా 80 అడుగుల నుండి 200 అడుగుల వ్యాసంగల బెలూన్‌లు దాదాపు 40 బెలూన్‌లు ఎగురవేయబడుతవి. ఇవి 70 వేల అడుగులనుండి 130 వేల అడుగుల ఎత్తుకు ఎగుర గలవు. ఈ బెలూన్‌ల లోని యంత్ర పరికరాలు 36 గంటల వరకు ఆకాశంలో ఉంటాయి; తరువాత రంగులలోఉండు పారాచూట్‌ల ద్వారా క్రిందికి వస్తాయి.

అధికవ్యవసాయానికి మూడు పద్ధతులు

రాజేంద్రనగర్‌లో పరిశోధనాగోష్ఠిని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 6

వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధి అధిక్యములకై విద్య, పరిశోధన, విస్తరణ పద్ధతులను మూడింటిని అమలు జరుపాల్సిందిగా నేడు రాష్ట్రాహార మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి కోరారు.

వ్యవసాయశాఖ అధికారులకు పరిపాలనా వ్యవహారాల్ని నిర్వహించుకోడంలేదా ఋణాలు మంజూరు చేయడంతప్ప వేరే బాధ్యత లేదన్న అభిప్రాయం ప్రజల్లో ఉందనీ యిది కొంగిస్తూ వ్యవసా

గృహ నిర్వహణలో బి. ఎస్సీ. డిగ్రీ

ఉస్మానియా అకడమిక్ కౌన్సిల్ నిర్ణయం

హైదరాబాదు, [illegible]

ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ యీమధ్య మాట్లాడుతూ గృహ నిర్వహణ [illegible] బి. ఎస్. సి. డిగ్రీ తరగతులు విశ్వవిద్యాలయములో [illegible] కు అనుమతిస్తూ ఉపాధ్యక్షులకు యీవిషయములో అవసరమైన చర్యలు తీసుకొనుటకు అధికారమిచ్చింది.

ఈ తరగతులు 1961-62 విద్యాసంవత్సరములో ప్రారంభించబడుతాయని తెలుస్తున్నది. ఉన్నత పాఠశాలలలో గృహ నిర్వహణ శాస్త్రమును అభిమాన విషయముగా తీసుకొని తత్ఫలితం పొందిన వారికి యీ తరగతులలో చేర్చుకొనుటకు ముందు అవకాశము ఇవ్వబడుతుందని తోస్తున్నది.

ఈ తరగతులు ప్రారంభము కావటానికి ముందు ఢిల్లీ ఇర్విన్ కాలేజి ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఒక బోర్డు నియమించబడుతుంది.

గృహ నిర్వహణశాస్త్ర డిగ్రీకోర్సులో యీక్రింది శాస్త్ర విషయాలు బోధించుటకు కౌన్సిల్ సమ్మతిని తెలిపింది.

బాటనీ, జియాలజీ, హోంసైన్స్. బాటనీ, కెమిస్ట్రీ, హోంసైన్స్, జియాలజీ, కెమిస్ట్రీ, హోంసైన్స్. జాగ్రఫీ, సైకాలజీ, హోంసైన్స్ సైకాలజీ, ఫిలాసఫీ. హోంసైన్స్ ఎకనమిక్స్, జాగ్రఫీ, హోంసైన్స్, ఫిలాసఫీ, సోషియాలజీ, హోంసైన్స్. మోడరన్ లాంగ్వేజ్, ఎకనమిక్సు, హోంసైన్స్, క్లాసికల్ లాంగ్వేజ్, ఎకనమిక్సు హోంసైన్స్.

విమానములోంచి విత్తనాలు చల్లేపద్ధతి

లండన్, ఫిబ్రవరి 6

మామూలు పద్ధతిలో విత్తనాలు చల్లడానికి వీలులేనంత తడిగా ఉన్న 500 ఎకరాలలో విత్తనాలు చల్లడానికి ఎసెన్స్‌లోని వ్యవసాయ ఇంజనీర్ల సంస్థ ఒకటి ఇటీవల విమానాన్ని ఉపయోగించినది. ఇప్పుడు ఇంకో రెండు మూడు వేల ఎకరాలలో అదే పద్ధతిలో విత్తనాలను చల్లించేందుకు సంకల్పించారు. ఈ పద్ధతిలో రోజుకు వంద ఎకరాలలో విత్తనాలు చల్లవచ్చు. అదునులో విత్తనాలు చల్లడానికి వీలులేక పని ఆలస్యమైనందున ఈ కొత్త పద్ధతిని రూపొందించారు. నవంబరు, డిసెంబర్లలో మార్పు ప్రాంతములోని కొన్ని వ్యవసాయ క్షేత్రాలలో విత్తనాలను చల్లేందుకు ఆస్టర్స్ టైగర్స్ మూత్ (విమానాలను) ఉపయోగించేరు. ఇదే పద్ధతిలో నాట్లు కూడా వేయవచ్చు.

అంగోలాలోని జైలుపై దాడి

ఏడుగురు పోలీసుల మృతి

లిస్బన్, ఫిబ్రవరి 6

పశ్చిమాఫ్రికాలోని పోర్చుగీస్ వలస రాజ్యమగు అంగోలాలోని లాండాలోని జైలుపైన పోలీసుస్టేషన్‌లపైనా మూడు సాయుధముఠాలు దాడిచేసిన ఫలితంగా ఏడుగురు పోలీసువారలు చనిపోయారని తెలుస్తున్నది. ఈ దాడిలో పాల్గొన్న డజన్‌ల కొలది ప్రజలు, ఆతర్వాతపోలీసులునిర్బంధంలోనికి తీసుకున్నారు.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సువిఖ్యాతి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకుజీవించడానికి ఇచ్చును, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా సమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్లీస్ యునిసెక్స్ హాల్, నాంపల్లి స్టేషన్ రోడ్ హైదరాబాదు.

రు. 6/- లకే వాచీ

16 జువల్సు రిస్టు వాచీ లైసెన్సిస్టంతో 10 సంవత్సరముల గ్యారంటీ యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు. 1-25 అదనం.

నోటు :- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency, (G. P.) P. O. A. T. Mill DELHI.

శార్వరి సం॥ మాఘ బ॥ షష్ఠి
ఉ. 10-48 చిత్త ఉ. 10-16
సా. వ. 4-1 మొ. 5-39 వరకు
(శాలివాహన శకము: 1883)
7-2-1961 మంగళ వారము

"పిను మళన నిగ్రహము దప మను నఖి దానంబు గల మహా ధర్మము తద్ధనవంతు చిత్తవళగతి, జను నఖిల స్థావరములు జంగమ తతులున్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 ఫిబ్రవరి 7

మంగళ వారము

శ్రీ నెహ్రూ ప్రబోధము

భారత ప్రధానమంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ హైదరాబాదుకు వచ్చిన సందర్భములో నౌకబహిరంగసభయందు ఉపన్యసించుచు వెల్లడి గావించిన భావాలు ప్రతి పౌరుడును గ్రహించి, మననము చేసికొని, ఆచరణలోనికి తీసికొని రాదగి యున్నవి. ఈనాడు మన జాతికి కలిగిన జాడ్యమును శ్రీ నెహ్రూ చక్కగా నిదానము గావించి యున్నారు. ఈజాడ్యానికి సకాలములో చికిత్స గావించకపోయినచో, ప్రమాదము సంభవించగలదు. కావుననే కొంతకాలము నుండి శ్రీ నెహ్రూ ప్రభృతులైన దేశనాయకులు తమ ప్రసంగాలలో యీవిషయమై నొక్కి, నొక్కి చెప్పుచున్నారు.

భారతదేశ చరిత్రను గమనించినప్పుడు జాతీయ శీలము యొక్క లోపమే అనేక పర్యాయములు మన పతనమునకు కారణభూతమై పరదేశ పరిపాలనకు తలయొగ్గ వలసి వచ్చినట్లు ఋజువగుచున్నది. ఈ చరిత్రనుండి మనము గుణపాఠమును నేర్చుకొన వలసి యున్నది. ఆనాడు గ్రీకుదేశము నుండి అలెగ్జాండర్ భారతదేశానికి వచ్చి దండయాత్ర గావించిన నాటి నుండి ఇంగ్లీషువారు మన దేశమును ఆక్రమించుకొని తమ పరిపాలనను సుస్థిరముగా వించుకొని నూట యేబది సంవత్సరాలకు పైగా పరిపాలించి నిష్క్రమించిననాటి వరకు అనేక సంఘటనలు జరిగినవి, ఈ సంఘటనలన్నియు ఒక సత్యమును వెల్లడి చేయుచున్నవి. ఆనాడ్యమే మనఅనైక్యత; మనఅనేకత్వము, మనలోజాతీయ సమైక్యతాభావముయొక్క లోపము; భాష, మతము, కులము, ప్రాంతము యేదైనప్పటికిని భారతదేశీయులందరిది యేకజాతీయత యను భావము మనకు కర్తవ్యమును నిరూపించి, మనలను యేకముఖముగా నడిపించలేక పోవుట

భారత దేశానికి స్వాతంత్ర్యమువచ్చి, పదమూడు సంవత్సరాలు గడిచి పోయినవి. ఈ పదమూడుసంవత్సరాలలో వివిధ రంగాలయందు మనము ప్రశంసనీయమైన అభివృద్ధిని గావించినాము. ఈ యభివృద్ధినంతటిని శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో చక్కగా సమీక్షించినారు. ఇంకను గమ్యస్థానము చేరుటకు మనము యెంతయో దూరము ప్రయాణము గావించవలసిన అవసరము గలదు. ఈ పదమూడు సంవత్సరాలలో జరిగిన కృషి మనము నిర్మించదలచిన సౌధానికిపునాది మాత్రమే. ఈ పరిస్థితిలో మన దేశమునందు గోచరించుచున్న కొన్ని పరిణామాలు మన భవిష్యత్తును గూర్చి ఆందోళనకలుగజేయుచున్నవి. ఈ పరిణామాలను గూర్చి ప్రస్తావించుచు శ్రీ నెహ్రూ తమ ప్రసంగములో "..... దేశాభ్యుదయి సాధనకొరకు, ప్రజాస్వామ్యవిజయముకొరకు ప్రజలు క్రమశిక్షణను అలవరచుకొన వలసి యుండును. ..... సమగ్ర చర్చల అనంతరము తీసికొనిన నిర్ణయాలకు కట్టుబడియుండి, విశాలమైన ఆదర్శము కొరకు సంకుచితమైన వ్యక్తిగత వ్యతిరేకతను నిగ్రహించుకొన జాలని స్థితి ప్రమాదకర మైనది. ... నా కులము, నావర్గము అను ఆలోచన వెనుకబడిన తనానికి ప్రతిబింబమై యున్నది. ఈ విధమైన ఆలోచనా విధానము అంతరించి, సమస్త భారత దేశము నా మాతృదేశమను భావము వ్యాపించి, జాతీయాభిమానము పౌర ధర్మనిర్వహణ దీక్ష, క్రమశిక్షణ మనకు అలవడవలసి యుండును" అని తెలిపియున్నారు. ఈ మాటలు యీ యీనాడు మనదేశములో ఉత్పన్నమై, వ్యాప్తి జెందుచున్న కొన్ని శక్తుల స్వరూపమును చక్కగా చిత్రించు చున్నవి. ఈ శక్తులను సకాలములో నిగ్రహించుటకు తగు యేర్పాటులను గావించవలసి యుండును. ప్రతి పౌరుడును తన కర్తవ్యమును చక్కగా నిర్వహించినప్పుడే, యీ యేర్పాటులు విజయవంతము కాగలవు.

చైనాలో ఆహారం కొరత

రైతులచే ఒక ధాన్యం డిపో దోపిడి

హాంకాంగ్, ఫిబ్రవరి 6

దక్షిణ చైనాలోని చుంగ్‌షాన్ ప్రాంతంలోని పాక్ చిన్ లో గల ధాన్యపు గిడ్డంగిపై వందలకొలది రైతులు పడి దోచుకున్నారు. పాక్ చిన్ నుండి తప్పించుకొనివచ్చి 11 మంది గ్రామస్థులు ఈ ఉదంతాన్ని ఇక్కడ వర్ణించారు. ఈ గిడ్డంగివద్ద కాపలా కాచే చైనీస్ కమ్యూనిస్టు సైనికులు అడ్డగించినా వారిని నిర్జించి రైతులు ఆహార ధాన్యాన్ని దోచుకున్నారు.

దీర్ఘకాలం పదవుల్లోగల కాంగ్రెసు వాదులు

వైదొలగాలనే తమ ప్రతిపాదన కేవలం సూచన మాత్రమేనని శ్రీ సంజీవరెడ్డి

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 6

పది సంవత్సరాలపాటు అధికార పదవుల్లో ఉన్న కాంగ్రెసు వాదులు ఆపదవులనుండి వైదొలగి కాంగ్రెసు సంస్థ ద్వారా ప్రజాసేవ చేయాలని తాము కొన్నాళ్ళ క్రితము చేసిన సూచనను గూర్చి తీవ్రముగా తీసుకోవలసిన అవసరములేదని దానిలో ఎట్టి నిర్బంధములేదని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

కాంగ్రెసు వజ్రోత్సవాల సందర్భముగా ఇక్కడ ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసువాదులు పదేళ్ళుగా అధికార పదవుల్లో ఉండిన స్వచ్ఛందంగా వైదొలగ వచ్చని అందు ఎట్టి నిర్బంధము ఉండబోదని అన్నారు.

జబల్‌పూర్‌లో ప్రశాంతత

జబల్‌పూర్, ఫిబ్రవరి 6

జబల్‌పూర్ పట్టణములో తిరిగి ప్రశాంత వాతావరణము ఏర్పడుతున్నది. ప్రధాన కేంద్రములలోని దుకాణములు అన్నీ తెరువబడినవి. గత రాత్రి ఒక గృహదాహనము జరిగినటుల తెలుస్తున్నది. నేటి మధ్యాహ్నమువరకు మరెట్టి సంఘటనలు జరుగలేదు.

పైమెరుగులు అభివృద్ధి సూచనలుకావు

బొంబాయిలో ఉప రాష్ట్రపతి ప్రసంగం

బొంబాయి, ఫిబ్రవరి

"అభివృద్ధిపైకి కనపడితే చాలదు లోపలకూడ అది నిండివుంటేనే అసలైనదనిఅనిపించుకుంటుం"దని భారత ఉపరాష్ట్రపతి మొన్న ఇక్కడ ఆయన గౌరవార్థం స్థానిక ప్రోగ్రెసివ్ గ్రూప్ జరిపిన విందులో వివరించారు.

డా॥ రాధాకృష్ణన్ సమావేశంలో ప్రసంగిస్తూ యింకా అసలైన అభివృద్ధి నైతిక దృక్పథంతో కూడిభౌతిక పురోగతిపై ఆధారపడి వుంటుంది. ప్రజలు ఆమార్గాన్ననుసరించి అభివృద్ధిని సాధించటం అవసరం. పైకి కనపడే అభివృద్ధి కేవలం లోక పరిణామాలదృష్ట్యా యేర్పడేదే కాని ఘనలోకటి కాదు. ప్రజలంతా తాము జనాభావృద్ధిచేసేందుకు జీవించి వుండలేదని దేశంలో చాల గొప్ప ఘనకార్యాలను చేయడానికే ఉద్భవించామని గుర్తించాలని సలహా యిచ్చారు.

భారతదేశానికిప్రపంచంలో ఉత్తమ స్థానం కల్పించడానికి జీవిస్తున్నామన్న భావంతో ప్రజలు తమ కర్తవ్యాన్ని గమనించాలని ఆయన ఉద్బోధించారు. భారత జాతిని ఎదుర్కొంటున్న వ్యాధి లక్షణాలను పరిశీలిస్తే అది దౌర్బల్య భావమేనని డా॥ రాధాకృష్ణన్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ దీని నుంచి బయటపడటానికి సాధనతోకూడిన ఆత్మశక్తిని అలవర్చుకోవలసిందన్నారు. దానికి కావలసిన ఉన్నత ఆశయాలను అవలంబించటం జరిగితే అనిప్రజల మనుగడకు రక్షగా వుటాయి. కొన్ని చెడ్డ వస్తువులున్నాయని తెలిసినప్పటికీ వాటినే స్వీకరించడానికి ప్రజలు శాపత్రయ పడతారు. ఆ విధంగా చేయకూడదు, అణ్వస్త్రాల యుద్ధం అతి భయంకరమైన ప్రమాదాలను తెచ్చిపెడుతుందని భావించినంతమాత్రాన దానిని నిరోధించినట్లు కాదు. ఆ విషయాలను పూర్తిగా పరిష్కరించడానికి యుద్ధాలకు స్వస్తిచెప్పటమే తరణోపాయం. మానవజాతి అభినందనలు పొందడానికి యే చర్య అయినా తీసుకోడానికి వెనుకాడరాదు.

స్త్రీ పురుషులుభయులు నవ్య దృక్పథాన్ని పెంపొందించుకొంటే అది యిద్దరి మధ్య యేది జీవంతో వున్నది, యేది లేనిది అన్నది తెల్పుకోడానికి ఉపకరిస్తుంది. మానవుల ఆనందం వారి చేతులలోనే వున్నది. ఒకడు తన జీవితాన్ని ఆనందముగా గడుపుకోడానికి కృషిచేస్తాడు మరొకడు బ్రతుకును దుఃఖభాజనం చేసుకొంటాడు అని ఉపరాష్ట్రపతి చెప్పారు. గ్రూప్ అధ్యక్షుడు శ్రీ కపాడియా డా॥ రాధాకృష్ణన్‌కు స్వాగతము చెప్పి సంస్థ చరిత్రను గత పాతికేండ్లుగా అది పొందిన అభివృద్ధిని సంగ్రహంగా తెలిపారు.

తాతా సోషల్ సైన్స్ సంస్థ రజతోత్సవాలు

భారత ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, బొంబాయి పరిసరాలలో నెలకొల్పబడ్డ తాతా సోషల్ సైన్సెస్ యిన్‌స్టిట్యూట్ రజతోత్సవాలను సంస్థభవనంలో మొన్నప్రారంభిస్తూ యిలా అన్నారు:

దేశ విభజనకు కారణభూతాలైన కుల, రాష్ట్ర, భాషా తత్వాలతో కూడిన దృక్పథాలను నిర్మూలించడానికి భారతజాతి సమాజంలో ఆరోగ్యకరమైన సాంఘిక సత్సంబంధాలు రూపొందించుట అవసరం. మన దేశగత చరిత్రను మీరు చూస్తే పాతస్మృతులు గుర్తుకొస్తాయి. ఈ కార్యక్రమములో ప్రముఖులని పేరుపొందిన వ్యక్తులు పాల్గొంటున్నారు.

మనమంతా ఐక్యతతో వుండి అభివృద్ధి చెందుతున్నప్పటికీ యెప్పటికప్పుడు అందరంభావ, రాష్ట్ర, ప్రాంతములకు చెందినవాదాలకు ధాసులమై వాటికి తలఒగ్గుతూ మనము వీటిని గురించి పెద్దగా పట్టించుకోవటంలేదని విషయాలను గురించి చెప్పుకోవటం మీరుచూస్తూనే వున్నారు.

సమానత్వ పద్ధతులను గురించి రాజ్యాంగంలో పేర్కొన్నందువల్లనూ, వాటిని గురించి చట్టాలుచేసి, ఉపన్యాసాలు చెప్పినందువల్లనూ యేమి ప్రయోజనం లేదు. మన దైనందిన జీవితాలలో వాటిని ఎంత వరకు యే విధంగా ఆచరణలో పెట్టగలిగామన్నదే యిప్పుడు ప్రతివ్యక్తి ఆలోచించవలసిన అంశమని ఉపరాష్ట్రపతి అన్నారు.

ఫోకాన్ పట్టణ ఆక్రమణవార్త

హాంకాంగ్, ఫిబ్ర 6

లావోస్ ప్రభుత్వదళాలువామపక్ష తిరుగుబాటు దారుల చేతుల్లో గల ఫోకాన్ పట్టణాన్ని ఆక్రమించారని అనడు కుర్ధ్ అబద్ధమని నవజైనా వార్తా సంస్థ ప్రకటించినది.

తట్టుపల్లి దొమ్మికేసు విచారణ

నరసంపేట నుంచి వరంగల్‌కు బదిలీ

మహబూబాబాద్, ఫిబ్ర 6

గత సంవత్సరము ఆగస్టు 22 న ఈ తాలూకాకు చెందిన తట్టుపల్లి గ్రామములో జరిగినవని చెప్పబడుతున్న కొన్ని సంఘటనలకు సంబంధించిన 8 క్రిమినల్ కేసులను నరసంపేట మున్సిఫు మెజిస్ట్రేటు కోర్టు నుంచి మళ్ళీ వరంగల్ ప్రథమ మున్సిఫు మెజిస్ట్రేటు కోర్టుకు జిల్లా సెషన్స్ జడ్జి తరలించారని తెలియచున్నది.

స్థానిక మెజిస్ట్రేటు చూపిన కొన్ని కారణాల వలన ఇటీవలనే జిల్లా సెషన్స్ జడ్జి ఈ ఎనిమిది కేసులను విచారణ కోసం నరసంపేట మున్సిఫు మెజిస్ట్రేటు కోర్టుకు తరలించే ఉత్తరువు జారీచేశారను సంగతి పాఠకులకు విదితమే.

కాని ఈ కేసులలో నిందితులు దాదాపు 25గురు వ్యక్తులుఇటీవల వరంగల్ సెషన్స్ కోర్టులో పెట్టుకున్న విజ్ఞప్తి పట్ల గమనము ప్రసాదించి ఈ రెండవ ఉత్తరువు జారీచేయబడినదని తెలియచున్నది. నిందితులు తమ విజ్ఞప్తిలో కేసుల విచారణ నరసంపేట కోర్టులో జరుపబడే యెడల తమకు కలిగే ఇబ్బందులను పేర్కొన్నారని భావించబడుతున్నది.

మొదట ఈ 8 కేసులను హైదరాబాదు క్రైమ్ బ్రాంచ్ సి. ఐ. డి పోలీసులు దర్యాప్తు చేసి స్థానిక మెజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేసియుండిరి.

భారత దేశంలో 455 లక్షల టన్నుల వరి

కొత్తఢిల్లీ, ఫిబ్ర 6

1960-61లో భారత దేశంలో 455,00,000 టన్నులవడ్లు పండినవని కామన్వెల్త్ ఆర్థిక సంఘం అంచనా- 1958-59లో కంటే యీయేటి పంట చాలా ఎక్కువ.

థాయిలెండు, బర్మాలలో కూడా వరిబాగానే పండినది కాని బర్మాలో కొంచెం తగ్గింది. క్రిందట సంవత్సరం ఎక్కువబియ్యం వాణిజ్యం జరిగింది. 1960 అక్టోబరులో బర్మానుంచి ఎగుమతులు తగ్గినవి బర్మానుంచి భారత దేశానికి బియ్యం సరఫరా కాలేదు. ఇండోనీషియాకు ఎగుమతులు తగ్గినవి 1960 జనవరినుంచి అక్టోబరు వరకూ 8 25,600 టన్నుల బియ్యం బర్మా నుంచి భారత దేశానికి ఎగుమతి అయినవి.

"విద్యార్థి సారస్వత సమితి"

ప్రథమ వార్షికోత్సవము

గుంటూరు, ఫిబ్రవరి 6

గుంటూరు విద్యార్థి సారస్వత సమితి, ప్రథమ వార్షికోత్సవము, శ్రీనివాస నిలయములో వైభవోపేతముగా జరిగినది. పలువురు సాహిత్యాభిలాషులు, విద్యార్థులు విచ్చేసినారు. శ్రీ యన్. మురళీ మోహన్ ప్రార్థనతో సభ ప్రారంభమయినది

సమితి అధ్యక్షులు శ్రీ మారేమండ శ్రీనివాసరావుగారు విచ్చేసిన సాహిత్యాభిలాషులకు స్వాగత వచనాలు పలికారు. కార్యదర్శి శ్రీ కె. వి సత్యనారాయణాచార్యులు తమ సమితి కార్యదర్శి నివేదిక సమర్పించారు.

హిందూకళాశాల ఆంధ్రోపన్యాసకులు శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్య ఎం. ఏ. గారు సమితిని ఆశీర్వదించుతూ శారదాదేవి స్వరూపమును చక్కగా విశదీకరించారు. "ప్రతి సమితి ప్రారంభములో చిన్నదిగా ఉన్నప్పటికి యీ పలువురి సహకార, ఆదర్శ పోత్సాహములతో అభివృద్ధి పొందుతుంది. అలాగే యీ విద్యార్థి సారస్వత సమితికూడ ఉజ్జ్వల భవిష్యత్తును పొందగలదు. అయితే- వందప్రమిదలలో ఒకేప్రమిద వెలిగిన దని బాధపడటము కంటే వెలిగిన ప్రమిదతో మిగిలిన ప్రమిదలను వెలిగించటానికి ప్రయత్నించడం ఉత్తమం. కనుక యీ సమితి సభ్యులందరు తమ సమితి ఆదర్శములను పాటించుతూ, పరిపూర్ణముగా కర్తవ్యమునిర్వహిస్తే, చిన్నరాయిలో పుట్టినధార మహానదిగా రూపొందినట్లు, యీ సమితి కూడ గొప్పదిగా తయారవుతుంది." అని ఆశీర్వదిస్తూ సమితి పురోభివృద్ధికి తగిన సలహాలను సూచించారు.

తర్వాత శ్రీ "ఎక్కిరాల" వారు తమ కావ్యములందలి రసవత్తర ఘట్టములను కొన్ని చదివి సభ్యులను ఆనంద పరవశము చేశారు.

సమితి సహాయ కార్యదర్శి శ్రీ పన్నాల జయరామ శర్మ- "అర్థించిన తోడనే అరుదెంచిన శ్రీ "ఎక్కిరాల" వారికి, సభను జయప్రదమొనర్చిన సాహిత్యాభిలాషులకు, సభ్యులకు" సమితి తరపున తమ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు.

నేపాల్‌కు పన్నుల కమీషన్

మహేంద్రరాజుచే నియామకం

ఖాట్మాండ్, ఫిబ్రవరి 6

పూర్వము నేపాల్ ప్రధానిగా నామినేట్ చేయబడిన టంకా ప్రసాద్ ఆచార్య అధ్యక్షతన 25 గురు సభ్యులతో పన్నుల కమీషన్ నేపాల్ రాజు నియమించారు. ఈ కమిటీలో ఫీల్డుమార్షల్ కైసర్ షంషేర్ జంగ్ బహద్దూర్ రాణాసర్దార్ గుంజిమన్ సింగ్, రంగనాథశర్మ, గయాప్రసాద్ పాండ్యలు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటి పక్షము రోజుల్లోగా నివేదికను అందచేస్తుంది.

ఆర్థిక అసమానత్వాల నిర్మూలన కృషి

రానున్న పది సంవత్సరాలలో కేంద్రం ఎక్కువ శ్రద్ధ వహించగలదని శ్రీ దాతార్

హైదరాబాదు, ఫిబ్ర 6

రానున్న పది సంవత్సరాలలో భారత ప్రభుత్వ సంఘంలో గల ఆర్థిక అసమానత్వాలను నిర్మూలించి వెనుకబడిన వర్గాల ఉద్ధరణకు కృషి చేయగలరని కేంద్ర హోంమంత్రాలయంలోని మంత్రి బి. ఎన్. దాతార్ నేడు పేర్కొన్నారు.

భారతదేశంలో ప్రజాస్వామ్య విజయానికి ఇట్టి కృషి అవసరమని ఇక్కడ నిజాంబాదు పరేడ్ మైదానంలో జరుగుతున్న అఖిలభారత గిరిజన హరిజన శాసన సభ్యుల సదస్సు సందర్భంగా ఈ వర్గాల కార్యకర్తల విద్యార్థి గోష్ఠి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ దాతార్ తెలిపారు. ఈ గోష్ఠికి మైసూర్ రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఎన్. రాచయ్య అధ్యక్షత వహించారు. దీనిలో 80 మంది కార్యకర్తలు పాల్గొంటున్నారు.

వెనుకబడిన వర్గాల అభివృద్ధికై ఇప్పటివరకు జరిగిన పనిపట్ల కేంద్ర ప్రభుత్వం సంతృప్తిని కనబరచడం లేదని ఇంకా జరుగవలసినది చాలా ఉన్నదని ఇతరరంగాలలోను అభివృద్ధి ప్రగతి ఇదేవిధంగా మందకొడిగా సాగుతున్నదని శ్రీ దాతార్ వివరించారు.

హరిజన సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వాలు చేయవలసిన కృషి కూడా చాలా ఉన్నదని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సందర్భంలో చేసే కృషికి కేంద్రం అన్నివిధాలా సహాయ పడుతూనే ఉన్నదని హరిజనులకై గృహ వసతిని చూపడం భూములు ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు వీరు అస్పృశ్యతా నివారణలో సంఘకార్యకర్తలు తగు కృషి చేయగలరని అన్నారు. కొండ తెగలలో విద్యా విజ్ఞాన వ్యాప్తికి కృషిచేయడంలో సాంఘిక కార్యకర్తలు వారి సంస్కృతి సాంప్రదాయాలు పరిపోషింపబడేలా చూడాలని సలహా ఇచ్చారు.

నిప్పును నిగ్రహించే రంగు

లండన్, ఫిబ్రవరి 6

అందంతోపాటు, వస్తువుకుత్వరగా నిప్పు అంటుకోకుండా చేసే రంగును ఒక బ్రిటిష్ సంస్థ తయారుచేసింది.

సన్నటి రెక్కలతోనూ, దారముతోనూ తయారయ్యే వాటికోసము ప్రత్యేకముగా యీ పెయింటును రూపొందించారు మామూలు పద్ధతిలోనే వేయవచ్చు వేడి తగిలితే పెయింటులోని మూల ద్రవ్యాలు కరిగి దబ్బున మండని పొర ఏర్పడుతుంది. లోపలి భాగమయిన వస్తువుల నుంచి ప్రాణవాయువు ప్రసారం కాదు: కనుక మంట అంటుకోదు.

శ్రీశైల దేవస్థాన పునరుద్ధరణ

రు. 12 లక్షల నిధి సేకరణకు త్వరలో సంఘ నియామకం

హైదరాబాదు, ఫిబ్రవరి 6

శ్రీశైల దేవాలయ పునరుద్ధరణకు, అక్కడకు స్వామి దర్శనార్థం వచ్చే లక్షలాది యాత్రికుల సౌకర్యార్థం వసతులు వగైరాలు కల్పించేందుకు 12 లక్షలు రూపాయలు వెచ్చించడానికి, యీరోజున యిక్కడ జరిగిన ఒకసమావేశంలో నిర్ణయం తీసుకోబడింది.

ముఖ్య మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య తమ అధికార నివాసమైన గ్రీన్‌లాండ్స్‌లో యీ సమావేశాన్ని యేర్పాటు చేశారు. దీనికి హాజరైన వారిలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ప్రణాళికా-సమాచారశాఖలమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ ఎం. ఎల్. ఏ. నిజాం ఆర్థిక సలహాదారు, ఖాన్‌బహదూర్ నీలి. కారాపూర్వాలా, జిల్లాప్రదర్శనాధికారి ప్రతినిధి శ్రీ పన్నాలాల్ భండారీ, రాజారామదేవ్ రావు, చల్లపల్లి రాజాసాహెబ్, రాజా త్రయంబకలాల్, నిధుల శాఖాధికారి కలరు. సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి శ్రీశైల దేవాలయప్రాముఖ్యాన్ని గుర్తుతెచ్చే సంస్కృతశ్లోకాన్ని ప్రార్థనగా పఠించటంతో సమావేశం ప్రారంభమైంది.

హిందూ మతాదాయాల కమిషనర్ శ్రీపైడి లక్ష్మయ్య సమావేశ ఉద్దేశ్యాన్ని వివరించి భక్తులు యిచ్చే విరాళాలు కానుకలు సేకరించేందుకు భద్రాచలంలో యేర్పడిన పునరుద్ధరణ సంఘం మాదిరిది శ్రీశైల దేవస్థానానికి కూడ యేర్పాటు చేయాలని కోరారు యాత్రికులు శ్రీశైలం వెళ్ళి స్వామిని సేవించుకోవడానికి అనువైనరోడ్లను, నీటివసతి, విద్యుద్దీపాలు మొదలైన యేర్పాట్లు యిదివరకేచేసింది. ఇంకా కిరాయ చెల్లించుకోలేని భక్తులుతలదాచుకోడానికి ఉచితంగా లభించే సత్రాలు యింకా యిలాంటి అవసరాలను తీర్చవలసి వున్నది. వాటి నిమిత్తం 12 లక్షలు రూపాయలు కావాలని శ్రీ పైడి లక్ష్మయ్య సమావేశంలో పేర్కొన్నారు.

తర్వాత శ్రీ పిడతల రంగారెడ్డి చేసిన ప్రసంగంలో శ్రీశైల క్షేత్రం ఒక్క యీ రాష్ట్రప్రజలనే ఆకర్షించలేదని దేశంలోనే [illegible] లలో నివసిస్తున్న లక్షలాది భక్తులు కూడా యీ పుణ్యస్థలానికి రావడం మల్లికార్జునుని అర్చించడం జరుగుచున్నదన్నారు. ఈ ఆలయాన దేవస్థానమునకు వచ్చిన భక్తులకు కావలసిన అన్ని వసతి సౌకర్యాలను కల్పించటం కనీస ధర్మమని చెప్పి రాతలు ఉదారంగా విరాళాలిచ్చి యీసత్కార్యానికి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీశైలం ఒక పవిత్ర పుణ్యక్షేత్ర మేగాక ప్రకృతి పరిసరాలతో కూడి వున్న ఒక యాత్రా కేంద్రమని శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పేర్కొంటూ విశేషాలు చూడవచ్చిన వారికి అక్కడ వసతులు, సౌకర్యాలు తప్పక సమకూర్చాలన్నారు.

ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య ధన విరాళాల సేకరణకు ఒక సంఘాన్ని నియమించాలని సూచిస్తూ అది కనీసం 12లక్షలు వసూలుచేయాలనిలన్నారు. రాష్ట్రంలో బాగా ఆదాయం వచ్చే దేవస్థానాలుచాలావున్నాయని వాటి పాలకవర్గాలు కొంత సొమ్మును దీని నిమిత్తం కేటాయించగలరనే ధైర్యముతో తామున్నట్లున్నా, దేవాదాయాలమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి పర్యటనానంతరం యిక్కడికి తిరిగివచ్చిన తర్వాత సంఘం నియమించటం జరుగుతుందని చెప్పారు.

ఇండియాకు రష్యా-యుగోస్లేవియాల సహాయం

కొత్తఢిల్లీ, ఫిబ్ర 6

భారతదేశపు మూడవ ప్రణాళిక కయి రష్యా ఇవ్వనున్న 6 వందల మిలియన్ రూబుల్ ల ఋణం యుగోస్లేవియా ఇవ్వనున్నది. 20 కోట్ల గూర్చి ఈనెలాఖరులోగా ఒప్పందాలపై సంతకాలు జరుగుతవి

జాతరలు, ఉత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 6

జాతరలు, ఉత్సవాలకు ఏర్పాట్లు చేయడానికై వివిధ ప్రభుత్వశాఖల కృషిని సమన్వయ పరచడానికిగాను నియమింపబడే తాలూకా సమన్వయ సంఘంలో, పబ్లిక్ వర్క్సుశాఖ అసిస్టెంటు ఇంజనీరుకు మారుగా రహదార్లశాఖ అసిస్టెంటు ఇంజనీరు సభ్యుడుగా వుండడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆదేశించింది. పడవలు వగైరా ఏర్పాట్లు చూసే స్థానిక సాంకేతికాధికారులు రహదార్లశాఖ ఆధీనములో వున్నందువల్ల యీమార్పు అవసరమైనది.

ఇల్లెందు టౌన్ మున్సిపాలిటీ

సింగరేణి కాలరీస్ కంపెనీవారి నుండి నోటీసు

ఇల్లెందు, ఫిబ్ర 4

ఇల్లెందుపట్టణ మున్సిపాలిటీ పరియాలో సింగరేణి కాలరీస్ కంపెనీ వారికిచెందిన భూమి చాలకలదని అట్టి భూమిని తమకువప్పగించాలని

బ్రాడ్ జంప్‌లో మధ్యప్రదేశ్‌కు ప్రథమ స్థానం

పోలీసు క్రీడోత్సవాలలో కొన్ని ఫలితాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 6

11వ అఖిల భారత పోలీసు క్రీడోత్సవాల సందర్భంగా జేసు మధ్య ప్రదేశ్ సెంట్రల్ రిజర్వు పోలీసుకు చెందిన గురుచరన్‌సింగ్ బ్రాడ్ జంప్‌లో 23 అడుగుల 2 3 అంగుళాలు దూకి రికార్డు స్థాపించాడు. పెనుకటి రికార్డు 22 అడుగుల 9 అంగుళాలు. ద్వితీయ తృతీయ స్థానాలు గురుదేవసింగ్, అజిత్‌సింగ్‌లకులభించాయి.

హైజంప్‌లో శరణజిత్‌సింగ్ (పంజాబు) ప్రథముడుగాను 6 అడుగుల 4.5 అంగుళాలు) డి. పైల్ (మహారాష్ట్ర) ద్వితీయుడుగాను, ఆజ్ సింగ్ (పంజాబు) తృతీయుడుగాను వచ్చారు. హామర్ త్రోలో దులిచంద్ (పంజాబు) (-15 అడుగుల 8.4 అంగుళాలు), అజ్మీర్‌సింగ్ (పంజాబు), బిక్రాంసింగ్ (యు. పి.) ప్రథమ, ద్వితీయ, తృతీయులుగా వచ్చారు.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 6

నికిందరాబాదులోని బర్మా షెల్ ఆయిల్ స్టోరేజి అండ్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ బ్రాంచ్ మేనేజరుకూ, జనాబ్ అబ్దుల్ నబీ (ఫిట్టర్) అనే పనివానికి మధ్య అతనిని పనినుంచి తొలగించిన విషయంలో ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారార్థం హైదరాబాదులోని కార్మిక వివాదాలన్యాయస్థానానికి నివేదింపబడినది. ఈవ్యవహారంలో మద్రాసు బర్మాషెల్ ఉద్యోగుల సంఘం జనాబ్ అబుల్ నబీకి పానితి గ్రహిస్తున్నది.

చంద్రుని రేడియో చిత్రాలు

మాస్కో, ఫిబ్రవరి 6

తెలెదెవ్ పదార్థ విజ్ఞానసంస్థాశాస్త్రజ్ఞులు చంద్రుని ఉష్ణ రేడియో కిరణ ప్రసరణ చిత్రపటాలను తయారు చేశారు.

22 మీటర్ల సోవియట్ రేడియో టెలిస్కోపుసాయంతో యీచిత్రాలు సేయబడ్డాయి. కాని యివి యింకా సమగ్రంగా వున్నాయి. వాటిలో వివరాలులేవు అయితే చంద్రునిపై రేడియో ఉష్ణోగ్రతల పునర్విభజన వాటిలో స్పష్టంగా ప్రతిబింబించింది.

ఈ చిత్రపటాలు, చంద్రునిపై ఉష్ణోగ్రతలలో ఆమాదశలనుబట్టి వచ్చేమార్పులను వెల్లడిస్తున్నాయి.

చంద్రునిదశనుబట్టి అక్కడి రేడియో ఉష్ణోగ్రతమారడాన్ని పరిశీలించడం మూలముగా, చంద్రుని పైపొరలో వివిధలోతులవద్దగలఉష్ణముసిద్ధాంతాన్ని రండక్టివిటీ గురించి, సాంద్రతగురించి వివరాలను సేకరించడానికి అవకాశం కలుగుతుంది.

చంద్రుని ఉపరిభాగం క్రిందనున్న సూక్ష్మ రంధ్రమయమైన పదార్థం అనేక డెసిమీటర్ల మందమున్నదని పరిశోధనలవల్ల తేలింది.

రేడియో ఖగోళ సాంకేతిక పద్ధతుల అభివృద్ధివల్ల చంద్రునిపైగల "ఆఖాతాలను" "ఉన్నతప్రదేశాలను" పరిశోధించి, యీనిర్మాణాల స్వరూపాలలోని వ్యత్యాసాలను నిర్ణయించవచ్చును.

భారతదేశానికి రష్యా రవాణా విమానాలు

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 6

భారతదేశపు ఉత్తర సరిహద్దులో రోడ్ల నిర్మాణంలో తోడ్పడేందుకై సోవియట్ భారీ రవాణా విమానాలు వచ్చేనెల భారతదేశానికి పంపబడగలవు. ఈ విమానాల రవాణా గూర్చి భారత ప్రభుత్వం రష్యాతో ఒప్పందం చేసుకున్నది.

గాంధీ స్టడీ సర్కిల్

విద్యార్థినుల విడ్కోలు సభ

హైదరాబాదు, ఫిబ్రవరి 6

భారత ప్రజలకు సత్యం, అహింస ప్రేమ అనే మూడు సాంస్కృతిక శక్తులను బాపూజీ ప్రసాదించారు. గాంధీజీ ఆశయాలను నెరవేర్చడానికి యీ మూడుసాధనాలద్వారా యువతరం వారు కృషిచేయాలని రాష్ట్ర గాంధీ స్మారక నిధి అధ్యక్షులు డా॥ యం. వి. కృష్ణరావు రాజాబహదూర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాలలో గాంధీ స్టడీ సర్కిల్ విద్యార్థినులకు యీనెల 2న యిచ్చిన విడ్కోలు సందేశంలో పేర్కొన్నారు.

గాంధీ జీవితం, తత్వంఅనే అంశముపై తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషలలో నిర్వహించిన వ్యాస పోటీలలో ప్రథమలుగా పేర్కొన్న కాలేజి విద్యార్థినులు కుమారి పి.సత్యవతి, కుమారి డి. సీతామాణిక్యం, కుమారి సుమతులకు బహుమతులు యివ్వబడినవి.

స్టడీ సర్కిల్ కార్యదర్శిని కుమారి వాణి అందచేసిన నివేదికలో కాలేజి విద్యార్థినులు 40 మంది యీ సర్కిలులో చేరి 15 సమావేశాలు జరిపారని గాంధీ జీవితం అయన ఆశయ ప్రచారం గురించి చర్చలు చేయబడ్డాయని గత నెల 30 న బాపూజీ వర్ధంతి సందర్భంలో చెడు అలవాట్లు వదులుకొంటామని ప్రతిజ్ఞలు చేసినట్లున్నూ వివరించారు.

హిందీ అధ్యాపకులు శ్రీ శివరామ శర్మ అతిథిని పరిచయం చేశారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్‌ను, అధ్యాపక వర్గాన్ని విద్యార్థినులను డా॥ కృష్ణరావు అభినందిస్తూ దీని విలువను సభలో వివరించారు.

కుమారి సుందరి వందన సమర్పణ చేశారు. తర్వాత వైష్ణవ జనతో జాతీయ గీతాలాపనలతో సభ ముగిసింది.

ముగ్గురు సభ్యుల కుటుంబం ఆత్మహత్య

కలకత్తాలో జరిగిన ఘోరమైన దారుణం

కలకత్తా, ఫిబ్రవరి 6

ఉత్తర కలకత్తాలోని 48 సంవత్సరాల హోమియోపతి డాక్టర్ 40 సంవత్సరాల ఆతని భార్య 8 సంవత్సరాల కొడుకు ద్రావకం బొబ్బలవల్ల గత సాయంత్రం మరణించారు. బెడ్‌రూమ్‌లో డాక్టర్ భార్య పిల్లవాడు బొబ్బలువచ్చి చనిఉండగా పోలీసులు చూచారు. డాక్టర్ కుగూడా మొహంనిండ బొబ్బలువచ్చి స్పృహతప్పిన స్థితిలో ఉండగా ఆస్పత్రిలో చేర్చారు. ఈ కుటుంబం కావాలని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. ఐతే ఈ ఆత్మహత్యకు కారణం తెలియరావడం లేదు.

గ్రామవార్తలు

సిల్వరు జూబ్లీ క్లబ్

దేవరకొండ, ఫిబ్రవరి 6

తేది 26-1-61 నాడు శ్రీ మున్సఫ్ సాహెబ్‌గారి అధ్యక్షతన సిల్వరు జూబ్లీ క్లబ్ దేవరకొండలో వార్షిక మహాసభ జరిగినది. అందులో ఈ క్రింద వ్రాయబడినవారు ఎన్నుకోబడ్డారు:-

తహశీల్దారుగారు (అధ్యక్షులు), డాక్టరుగారు (ఉపాధ్యక్షులు), రాజేశ్వర్ రావుగారు (సెక్రెటరి), వెంకటస్వామిగారు (జాయింట్ సెక్రెటరి). సభ్యులు : కొండల్ రావు అడ్వొకేటుగారు, పుల్లారెడ్డిగారు, రంగారెడ్డిగారు, కృష్ణారెడ్డిగారు, యాదగిరిగారు, మొదట సెక్రెటరిగారు వార్షిక రిపోర్టును చదివి వినిపించిరి. ఏకగ్రీవముగా మంజూరిచ్చిరి. 1961 బడ్జెటుకుఏకగ్రీవముగామంజూరిచ్చిరి. తరువాత ఇతర మెంబర్లు ప్రెసిడెంటుగారు క్లబ్ అభివృద్ధి విషయమై మాట్లాడుచూ క్రొత్తగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపిరి.

సుమారు రాత్రి 10 గంటలకు సభ ముగిసినది.

కరీంనగర్‌లో రిపబ్లిక్ దినోత్సవం

కరీంనగర్, ఫిబ్రవరి 6

జనవరి 26 వ తేదీనాడు రిపబ్లికు దినోత్సవ సందర్భము పురస్కరించుకొని తోటపల్లి గ్రామం (కరీంనగరం తాలూకా)లో అంబర్ పరిక్రమాలయములో శ్రీ కృష్ణమూర్తి గారు జాతీయ జండాను ఎగువవేసిరి. ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాలయములలో కూడా జండావందనము జరుపబడెను.

కరీంనగరం జిల్లా సర్వోదయమండలి జిల్లాగ్రంథాలయసంఘ సంయుక్త ఆధ్వర్యమున సర్వోదయ కార్యకర్తలు శ్రీ వి. మల్లేశంగారు జాతీయ జండా నెగురవేసిరి. శ్రీ వి. వేంకట రామారావుగారు ఉపన్యసించిరి.

ఎలక్ట్రిక్ షాక్‌వల్ల దారుణమైన మరణము

షాద్‌నగర్, ఫిబ్రవరి 6

3-2-61 శుక్రవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు షాద్‌నగరము తాలూకాలో ఒక ఎలక్ట్రికల్ లేబర్ కిష్టయ్య వల్లు పోచ్చయ్య ముత్తరాసి కులమునకు చెందినవాడు. తన యజమాని ఆజ్ఞానుసారముగా ఎలక్ట్రికల్ పోల్ ఎక్కి పనిచేయబోగా షాక్ అయి వెంటనే పడి చనిపోయినాడు. దీనికి కారణము ఈ షాద్‌నగరంలో యుండే ఎలక్ట్రికల్ స్టాఫ్ అజాగ్రత్తయని మనవి చేయుచున్నాము. అదియునుగాక కరెంట్ రోజుకు ఎన్నోసార్లు హెచ్చు తగ్గులు చేయుచు ఆఫ్ కేయుచు వారిఇష్టానుసారము మెలుగుచున్నారు.

గుడిబండ గ్రామములో ప్రజారాజ్య దినోత్సవం

గుడిబండ, ఫిబ్రవరి 6

రిపబ్లిక్ దినోత్సవం గుడిబండగ్రామములో చాలా వైభవంగా జరపబడినది. రాత్రి 8 గంటలకు "వావన్" "అల్లీముతా" నాటికలు ప్రదర్శింపబడినవి నృత్యప్రదర్శనలో గెలుపొందిన బాలబాలికలకు విద్యా కమిటి అధ్యక్షులు శ్రీ కె వీరరాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ చింతా వెంకటరెడ్డి బహుమతులు ప్రదానం చేయబడినవి. పి. చంద్రయ్య ప్రధానోపాధ్యాయుల కృతజ్ఞతలతో సమావేశము ముగిసినది.

వెల్దుర్తి పంచాయతీ ఎన్నికల ఫలితాలు

మెదక్, ఫిబ్ర 6

వెల్దుర్తి పంచాయతీ ఎన్నికలు గత నెల 28 న జరిగాయి. శ్రీ విఠల్ నర్సయ్య అధ్యక్షులుగా పోటీలేకుండా ఎన్నికైనారు. మిగిలిన తొమ్మిది స్థానాలకు సభ్యులు పోటీచేసి గెలుపొందారు.

తెలంగాణా గ్రామోద్యోగుల సభ

హైదరాబాదు, ఫిబ్ర 6

గత నెల 30 న కేంద్ర సంఘంలో జరిగిన తెలంగాణా జిల్లాలలోని గ్రామాధికారుల మహాసభకు శ్రీరామకృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ లక్ష్మీనరసింహారావుసభను ప్రారంభిస్తూ యీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్నారు. సభకు దాదాపు 2 వందలమంది హాజరయ్యారు.

తర్వాత సభలో వివిధ అంశాలపై తీర్మానాలు చేయబడినవి, వానిలో మార్చి 11, 12 తేదీలలో ప్రత్యేక సమావేశం జరపాలని సభ్యులు నిర్ణయము తీసుకొన్నారు. దాని నిమిత్తము ఒక ఉపసంఘం నియమించబడింది.

రిక్షాయజమానుల సంఘం

నల్లగొండ, ఫిబ్ర 6

స్థానిక రిక్షావాహనాల యజమానులు యీ నెల 1 న యిక్కడ సమావేశమై తామంతా ఒక సంఘంగా యేర్పడుటకు నిర్ణయం తీసుకొన్నారు. తర్వాత శ్రీ ఎం. ఎస్. గుప్తాను సంస్థకు అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

యీ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు-మహమద్ జాన్, పి అంతేష్, కార్యదర్శి, కోశాధికారులు ఘులాం గౌస్ మొహిద్దీన్, శ్రీ కె. లింగయ్యగార్లు.

వైశ్యహాస్టల్ దినోత్సవం

నల్లగొండ, ఫిబ్రవరి 6

నల్లగొండ ఆర్యవైశ్యహాస్టల్ దినోత్సవము గత నెల 29న శ్రీ టి. వి. నారాయణ్ అధ్యక్షతన జరిగింది. శ్రీ యం. వి. గుప్త జండా ప్రతిష్ఠాపన చేశారు. ఈసందర్భములో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ వై. రాజయ్య బహుమతి ప్రదానము చేశారు.

వెల్దుర్తి గ్రామపంచాయతీ ఎన్నికలు

వెల్దుర్తి, ఫిబ్రవరి 6

మెదక్ తాలూకాకు చెందిన వెల్దుర్తి గ్రామములో గత 20-1-61 నాడు జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో ఈ క్రింద ఉదాహరింపబడిన అభ్యర్థులు ప్రత్యర్థుల నోడించి ఎన్నుకోబడినారు. వీరందరూ కాంగ్రెసు సభ్యులే! 1. శ్రీ విఠల్ నరసయ్య, 2. శ్రీ విఠల్ శర్మ, 3 శ్రీ చిలలక్ష్మీపతి, 4 శ్రీ కొమిరిశెట్టి వెంకటేశం, 5. శ్రీ కొమిరిశెట్టి విశ్వనాథం, 6. శ్రీ బండలింగయ్య, 7. శ్రీ యన్నవరం వెంకటరెడ్డి, 8. శ్రీ వడ్లబ్రహ్మయ్య, 9. శ్రీ తాటి శివ్వయ్య, 10. శ్రీ ఉప్పల సాయిలు. చివరి రెండు సీట్లు హరిజనులవి ఇందులో కొమిరిశెట్టి విశ్వనాథం, బండ లింగయ్యలు ప్రత్యర్థులను డిపాజిట్లతోసహా ఓడించారు.

తిరిగి 31-1-61 నాడు జరిగిన సర్పంచ్ ఎన్నికలలో శ్రీ విఠల్ నరసయ్య పోటీలేకుండా సర్పంచ్ స్థానానికికూడా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు శ్రీ చిల లక్ష్మీపతి ఉపసర్పంచ్‌గా ఎన్నుకోబడినారు.

ఇందులో శ్రీ విఠల్ నరసయ్యగారు తన శాయశక్తులా కష్టపడి గ్రామ పునర్నిర్మాణాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధిలోనికి తేవడానికి కష్టపడుతున్నారు. వీరి గ్రామంలో నిరక్షరాస్యులు లేకుండా చేయడానికని గ్రామములో ఓపాఠశాల నిర్మింపజేశారు. ఇపుడా పాఠశాల మంచి ఉన్నత స్థాయిలో ఉంది. ప్రస్తుతము 9వ తరగతికూడా ప్రభుత్వము నే నడుపబడుచున్నది. ఇంకా వీరికి కాంగ్రెసుపే అధికాభిమానము కాబట్టి వీరికార్యకలాపాల్ని అతితొందరగా సాధించారు. వీరు తమ యావత్ జీవితాన్నికూడా గ్రామసేవకేధారపోస్తారన్న నమ్మకము బాగా ఉంది. వీరి పదవిలో ఉన్నంతకాలము ఊరుచాలా ఉన్నత స్థితిలోకి రాగలదు. ప్రస్తుతము వీరు ఆ గ్రామానికి రోడ్డు సౌకర్యము గూర్చి చాలాప్రయాసపడుతున్నారు. ప్రభుత్వం వీరిశ్రమను, ఊరికి రోడ్డుకుగల అవసరమునుపరిశీలించాలి. గ్రామ ప్రజలకు రోడ్డు అందుబాట్లో ఉండేట్టు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. (ఒ. వి)

వైద్యుల సమావేశం

కరీంనగర్, ఫిబ్రవరి 6

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ స్థానికశాఖ సభ్యుల సమావేశం గత వారములో జిల్లావైద్య చికిత్సాలయములో జరిగింది. ఉస్మానియా జనరల్ ఆస్పత్రి కళాశాలలోని వైద్యశాస్త్ర మాజీ అధ్యాపకులు డాక్టరు పానవాజ్ అధ్యక్షత వహించారు. జిల్లా ఆస్పత్రిలో నేత్ర వైద్య నిపుణులు డా॥ సర్ఫారజ్ ఖాన్ మాగన్ను (కోడినిద్ర) గురించి యింకా యితర కంటి జబ్బులను గురించి వివరించారు. తర్వాత డా॥ పానవాజ్ కోడినిద్ర గురించి విపులముగా ప్రసంగించారు

డా॥ పరంధాం, డా॥ అహ్మద్ హుస్సేన్‌లు సమావేశములో ప్రసంగించారు.

డా॥ కృష్ణారావు, డా॥ మోహనులు సంయుక్తంగా సభ్యులకు విందు చేశారు.

కరీంనగరం విద్యార్థుల విజ్ఞానయాత్ర

కరీంనగరం, ఫిబ్ర 6

60 మంది బహుళార్థ సాధకోన్నత పాఠశాల కరీంనగరం విద్యార్థులు 6వ తేదీన విజ్ఞానయాత్రకు గాను బయలుదేరారు. హైదరాబాద్‌లోని గోలకొండ, గండిపేట. సాలార్ జంగ్ మ్యూజియమ్, బాగ్ అమ్, చార్‌మినార్, మక్కామసీదు, హైకోర్టు, ఉస్మానియా హాస్పిటల్ మున్నగు ముఖ్యమైన ప్రదేశాలు వీరు చూస్తారు.

అలహాబాద్ విశ్వవిద్యాలయ గాంధీ భవనం

మహారాష్ట్ర గవర్నర్ శ్రీ ప్రకాశచే శంకుస్థాపన

అలహాబాద్, ఫిబ్రవరి 6

అలహాబాద్ విశ్వవిద్యాలయము 1 లక్ష రూపాయలతో నిర్మించబడే గాంధీ భవనానికి మహారాష్ట్ర గవర్నరు శ్రీ ప్రకాశ శంకుస్థాపన చేశారు.

ఈ భవన నిర్మాణానికి గాంధీ స్మారకనిధి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ చెరి రు 40 వేలు ఇస్తున్నది. ఈ భవనము గాంధేయ సాహిత్య ప్రచారానికై నిర్మించబడుతున్నది.

వంశధార ప్రాజెక్టు శంకుస్థాపన

ముఖ్యమంత్రిచే

హైదరాబాద్, ఫిబ్రవరి 6

బహుకాలముగా ఎదురు చూస్తున్న వంశధార ప్రాజెక్టుకు రాష్ట్రముఖ్యమంత్రి యీ నెల 11వ తేదీ ఉదయం నారది నదివద్ద శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్స్‌శాఖ మంత్రి శ్రీ అల్లూరినత్య నారాయణరాజు అధ్యక్షతవహిస్తారు.

ఈ ఉత్సవములో పాల్గొని జయప్రదము చేయవలసిందని శ్రీకాకుళం ప్రజలకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ లుకలాపు లక్ష్మణదాసు చేసిన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

7వ తేదీ మంగళవారం నుండి 9 వ తేదీ గురువారం వరకు
మ॥ 2-30 గంటలకు
ప్రతిరోజు మ్యాటినీలు
పక్కింటి అమ్మాయి
(తెలుగు)
తా: అంజలి, రేలంగి, వగైరా.
కమల్
హైదరాబాద్.
(Nima)

నేడే చూడండి!
ఎ. వి. ఎమ్స్
బిందా
ప్రభాత్
హైదరాబాద్
ఆటలు: 3-0, 6-15, 9-30
అలంకార్
సికింద్రాబాద్
6-15, 9-30.
—కర్నాటక్ ఫిల్మ్స్ విడుదల
[Bahar.]

8 వ సంయుక్త వారము!
ఎన్. ఎ. టి. వారి
సీతారామ కళ్యాణమ్
(తెలుగు)
కమల్ · రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 5-45, 9-30.
మరియు
రాజరాజేశ్వరి- వరంగల్
సుందర్ - ఖమ్మం
హనుమాన్ - రాయ్‌చూర్
ఈస్టుఇండియా విడుదల.
(Trupix.)

4 వ సంయుక్త వారము
ఆర్. ఆర్. పిక్చర్స్:
ఇంటికి దీపం ఇల్లాలే
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, బి. సరోజ, జగ్గయ్య, ఇ. వి. సరోజ, రేలంగి, గిరిజ.
సాగర్ అజంతా
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-00 మరియు 9-30.
రామా- వరంగల్
(Trupix) —విజయ విడుదల.

పెన్యుమాటిక్ ఫర్జింగ్ హామర్స్
జర్మనీతయారి.



టన్‌తూనిక 70,100 & 50 కిలోగ్రామ్స్
ఎక్స్‌స్టాక్ లభించును, బొంబాయి.
హెచ్. ఎస్. శోభాసింగ్ & సన్స్
హెడ్డాఫీసు: P. O. 988, బొంబాయి-1.

ఈవారములో మరిరెండు తెలుగు ఉపన్యాసములు
ఉపన్యాసకులు :- పాస్టరు ఓ. బి. జోనాతానుగారు
ఫిబ్రవరి 7, 1961, మంగళవారం, సాయంకాలము 7 గం॥ లకు
క్రీస్తు ద్వితీయాగమనము
చనిపోయిన యాయిరుకుమార్తెను క్రీస్తు బ్రతికించెను.
ఈ అద్భుతము రమ్యమైన చలనచిత్రములో ప్రదర్శింపబడును.
ఫిబ్రవరి 9, గురువారం, సాయంకాలము 7 గం॥ లకు
క్రీస్తు రాకడయొక్క గుర్తులు
తిలక్‌రోడ్డు, లాలాలేపికి ఎదురుగా, హైదరాబాదు.

నేటిరాత్రి నేటిరాత్రి
పంచదీప్ చిత్రా వారి
ఆంచల్
మానవుల విధి లిఖితాలను, భవిష్యత్తులను అపురూపంగా చిత్రించినఫిలిం.
నటీనటులు: అశోక్‌కుమార్, నిరూపరాయ్, నంజా.
లలితా పవార్,
నిర్మాత, దర్శకుడు
వసంత్ జోగ్లేకర్
మ్యూజిక్: సి. రామచంద్ర

రాయల్
హైదరాబాదు.
ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
మనోహర్
సికింద్రాబాదు.
ఆటలు: 6-30, 9-30 గం॥
మరియు విజయటాకీస్—లాతూర్.
—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

17 వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సు వారి
కనకదుర్గ పూజా మహిమ
రీగల్ టాకీస్ - ఖైరతాబాద్
ఆటలు: 6-00, 9-30.
2 వ వారము: భవానీ టాకీస్ - భువనగిరి.
4 వ వారము ప్రభాత్ కృష్ణా తీరందాజ్
విజయవాడ. సూర్యాపేట. నిర్మల్.
—పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము
అన్నపూర్ణా వారి

వెలుగునీడలు
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, రేలంగి, రంగారావు, సావిత్రి, గిరిజ, సూర్యకాంతం, సంధ్య.
దీపక్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
శ్రీనివాస్ వరంగల్
ఆటలు: 6-00, మరియు 9-30 గం॥
(Nima) —నవయుగ రిలీజ్.

నేడే చూడండి!
హోమివాడియా సమర్పించు:
జింబో నగర ప్రవేశం
(తెలుగు)
తా॥ చిత్రా, ఆజాద్, భగవాన్, పెద్దో.
ప్రకాశ్ - మంగళ్‌హాట్
ఆటలు: 6-30 మరియు 9-45.
(Nima) చిత్రా విడుదల.

డిజైన్లు అందంలో అద్వితీయమైనవి
రంగు, నేతలలో విశిష్టమైనవి
చేనేత వస్త్రాలు
ప్రపంచమన్నలు పొందుతున్నవి
అఖిల భారత



చేనేత
సప్తాహం ఫిబ్రవరి 5-12

గొప్ప వేలం అమ్మకం

హైకోర్టుచే నియమింపబడిన రిసీవర్-కమ్-కమీషనర్ ఉత్తరువు ప్రకారము సి. ఎస్. నెం. 7 Of 1958 సుల్తాన్ జహీనాబేగం. ఎదిరి- జహీర్ యార్ జంగ్ కేసుకు సంబంధించిన అస్మన్‌జాఇ స్టేట్ యొక్క రెండు వ్యవసాయపు తోటలను 12-2-1961 ఆదివారం వేలంలో అమ్మబడును.

(1) రైల్వేలైను సమీపమున కోహి మౌలాఅలీకి పోవు సిమెంటు రోడ్డుపైగల లాలాగూడబాగ్, రీనిలో 4, సింగిల్, డబుల్ అంతస్తుల బంగ్లాలు మరియు మంగుళాగు కవేలీల ఇల్లు నీటి సౌకర్యముగల బావి, మొత్తము వైశాల్యము 8 ఎకరములు మరియు బంగ్లాలకు ఎదురుగా గల ప్లాట్లభూమి సుమారు 1 ఎకరముగల వాటిని ఉ॥ 11-0 గం. వేలం జరుపబడును.

(2) పంపాబాద్, ఉందానగర్, రైల్వే స్టేషన్‌కు ఆనుకొనియున్నట్టి మెయిన్ బాగ్, దీనిలో అందమైన సింగిల్, డబుల్ అంతస్తులు గల బంగ్లా, 3 బావులు, చుట్టూ ప్రహారీ గోడతోగల మొత్తము వైశాల్యము 26 ఎకరముల 32 గుంటలుగల దానిని అదే రోజు సా॥ 3-30 గం. వేలం వేయబడును

ఈ రెండు బాగ్స్ ప్రదేశమున మాదే ఎక్కువపాట దారునికి వేలంలో అమ్మబడును.

వివరములుగల కరపత్రములు పంచబడుచున్నవి.

సి. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్, దివాన్‌దేవిడి, హైదరాబాద్ (ఆం-ప్ర) ఫోన్: 5111.



మెసర్స్ కల్వసూర్యనారాయణ
కరెంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఫిబ్రవరి 6
(క్వింటల్ ధరలు)

వానకరాంలు	52-00 54-50
గర్కులు	47-00 50-00
పాలకుర్కులు	52-00 54-50
24 నంబర్లు	61 00 65-00
బంగారుతీగెలు	63-00 67-00
గుజ్జులు	54 00 55-50
గొట్టెలియ్యం	45-00 49-00
కునుమలియ్యం	58-10 58-50
దొడ్డలియ్యం	50-00 52-50
వెంబర్లు కొ.	54-00 56-00
సాంబర్లు	63-50 67-50
కొత్తసాంబర్లు	58-00 62-50
నూకలు	31-00 41-00
వరంగల్ సాం. పా.	73-50 74 00
జన్నీ గోధుమలు	48-00 52-00
కుస్సులు	55-00 57-00
కందులు పెద్దవి	86.00 87-50
కందులు చిన్నవి	81 50 84.00
మిరుములు	50-00 54.00
పెసలు	44.00 45.50
తెల్లం కొ.	85-00 88-00
పెసర్లు కొ.	50-00 53-50
తెల్లశొన్నలు	41-00 44.00
పచ్చ శొన్నలు	80-00 82-00
మిరపకాయలు	90.00 188-00
ఐసుపు	97-00 101-00
ఉల్లిగడ్డ కొ.	12-00 18-00
చింతపండు కొ.	55-00 85-00
నల్ల పులువలు	82-56 88-00
తెల్లనువ్వులు	124-00 140-00
పద్దలు	40-00 41-00
పెద్ద కందిపప్పు	54-00 56-50
చిన్న కందిపప్పు	46-00 50-50
పెసరపప్పు	55-00 59-00
పెసరపప్పు	64-00 65-00
మినుపపప్పు	68-00 70-00
అముదాలు	59-00 61-00
అంకపిండి	41-00 42-50
తులాదాన చి. 1కి	75-00 78-00
యెర్రనువ్వులు	124-00 180-00
యెర్ర శొన్నలు	48-00 50-50
ఆల్లం	45-00 55-00
యెల్లిగడ్డ	40-00 55-00
పల్కుమానె	198.75
ధనియాలు	75 00 90-00
పల్లికాయలు	64-00 67-00
శర్కరతిరోగుమలు	
లంకపప్పులు	89-00
యెర్రగోధుమలు	42-00 46-00

నగర వార్తలు

సాధన సమితి రచయితల గోష్ఠి

సాధన సమితి రచయితల గోష్ఠి యీ నెల 5 వ తేదీన నల్లకుంటలోని శ్రీ జమ్మలమడక సూర్యప్రకాశ రావు ఇంట జరిగింది. శ్రీయుతులు సింగరాజు లింగమూర్తి, అరిపిరాల విశ్వం, కె. యాదవరెడ్డి, శిష్ట్లా జగన్నాథం, కె. హృషీకేశరావు, కుమారి లంకా సుశీల ప్రభృతులు తమ రచనలు చదివారు.

కుట్టు అల్లిక కేంద్రం

సికింద్రాబాదు మవున్సు వర్కుషాప్ ఆధ్వర్యాన సర్దార్ పటేల్ రోడ్డు సమీపంలోని కోర్టు ఆవరణయందు నెలకొల్పబడ్డ కుట్టు అల్లిక కేంద్రాన్ని నిన్న ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రారంభించారు. శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీమతి వహబుద్దీన్ అహ్మద్ ప్రసంగించారు.

రెడ్డి విద్యార్థివసతి గృహం

"రెడ్డి విద్యార్థివసతి గృహ మహాజన సాధారణ సభ తేది 19 ఫిబ్రవరి 1961 సాయంత్రం 4 గంటలకు వసతి గృహ ఆవరణలో జరుపబడును. ఈ సభలో, అనధికార తీర్మానాలను ప్రవేశ పెట్టదలచినవారు తేది 18 ఫిబ్రవరి 1961 లోగా తమ తీర్మానములు కార్యదర్శికి అందచేయవలెను.

మహాసభలో పాల్గొను సభ్యులకు రెండు దినములు భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయబడును. ఈ సౌకర్యములు కోరువారు ముందుగా కార్యదర్శికి తెలుపవలెను."

దినికై నోటీసులు పోస్టుద్వారా రాజ పోషకులు, పోషకులు, సభ్యులకందరికి విడివిడిగా పంపబడినవి.

అలుగడ్డ
పత్తిగింజలు

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టినవరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

పముదాల రాఘవులు గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4990.

హైదరాబాద్, ఫిబ్రవరి 6

బంగారం	140-00
ఆర్నోక్ చిపులు	140-25
సవరన్	92-0
వెండి 100తు.	248-0
చిల్లర	2-47

మహబూబ్‌నగర ఉపాధ్యాయ సంఘం

మహబూబ్‌నగర్, ఫిబ్ర 6

తేది 31-1-1961 శ్రీ బి. జానకిరామ్‌గారు ఉపాధ్యాయసంఘపు అధ్యక్షుడు మహబూబునగరం, మఖ్‌తల్ పర్యటనగావించిరి. సాయంత్రం 6-30 గంటలకు శ్రీ శేషాచార్యులు ప్ర.ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల మఖ్‌తల్ గారి అధ్యక్షతలో ఒక బహిరంగ సభ జరుపబడెను. ఇట్టిసమావేశములో మఖ్‌తల్ ప్రాంతము ఉపాధ్యాయులే గాక పదవియోగులైన ఉపాధ్యాయులుకూడ పాల్గొనిరి. ఇట్టి సమావేశము జయప్రదము గావించుటకు శ్రీ శంభులింగం కార్యదర్శిగారు మరియు ఏ. నారాయణ ప్ర. ఉపాధ్యాయులు పాల్గొ. పాఠశాలగారు సహకరించిరి.

ఇట్టిసమావేశములో ముఖ్యముగా ఉపాధ్యాయ సహకార సంఘ స్థాపన కొరకు చర్చించబడెను. ఎందుకనగా ఇది ఉపాధ్యాయులకు ఒక చిరస్థాయి నిధిగా నుండును.

అధ్యక్షులవారు శ్రీ కె యన్.గుప్త పురపాలక అధ్యక్షులవారితో సంఘపు ముఖ్యకొరత అయిన భవనముగురించి చర్చించిరి. ఇట్టిభవనము కొరకు పురపాలక ఆవరణలో స్థలము చూపించుటకు కోరిరి. అందులకు అధ్యక్షులవారు సమ్మతించి 800 చ. గ. భూమి ఉపాధ్యాయసంఘ కార్యాలయ భవనముకొరకు బహూకరించిరి. ఇట్టి స్థలములో భవన నిర్మాణమునకు కూడ అనుమతి నొసగిరి.

మొగిలిచర్లలో స్త్రీ హత్య

మహబూబ్‌నగర్, ఫిబ్ర 6

స్థానికపోలీసులు నిన్న ఇక్కడకు 6 మైళ్ళ దూరములోగల మొగిలిచర్ల గ్రామంనుంచి ఒక స్త్రీ కళేబరాన్ని స్థానిక ఆసుపత్రికి శవ పరీక్ష కోసం తెచ్చారు. శవపరీక్ష ఫలిత వివరాలు మరియు ఇతర వివరాలు వెంటనే దొరుకలేదు. కాని ఈస్త్రీశవము ఆమె ఇంటిలో ప్రేళ్లాడుతున్నదని చెప్పబడుతున్నది. పోలీసులు ఇంకా సంఘటన స్థలములోనే యున్నారని దరియాప్తు సాగిస్తున్నారనియు తెలుస్తున్నది. ఈ స్త్రీని ఎవరో హత్యచేసి యుంటారని పోలీసులు భావిస్తున్నారు.

కొచ్చిన్ వద్ద నౌకా విమాన కేంద్రం

త్రివేంద్రం, ఫిబ్ర 6

నౌకా విమాన కేంద్ర స్థాపనకై క్విలాన్ సమీపంలోని సాస్టమ్‌కోటా త్రివేంద్రమ్ జిల్లాలోని కజాకోటమ్‌ను కేంద్రరక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ విమానంద్వారా పరిశీలించారు. ఈ కేంద్రం కొచ్చిన్ రేవు సమీపంలో ఏర్పరచబడగలదు.

'ఎ' గ్రేడ్ నగరంగా హైద్రాబాదు మార్పు

ఇంకా జరుగలేదా అని ప్రధాని శ్రీ నెహ్రూ ఆశ్చర్యం: మేయర్‌తో చర్చలు

హైద్రాబాద్, ఫిబ్రవరి 6

హైద్రాబాద్ నగరాన్ని 'ఎ' గ్రేడు నగరంగా ఇంకా అప్‌గ్రేడ్ చేయనందుకు ప్రధాని నెహ్రూ నిన్న ఆశ్చర్యాన్ని వెల్లడించారు.

మొన్న హైద్రాబాద్ మేయర్ శ్రీ దుసాజ్ ప్రధానిని రాజభవన్‌లో కలిసినప్పుడు హైద్రాబాద్ నగర స్థాయిని గురించి చర్చించారు. జంట నగరాలు విలీనీకరింపబడినందున హైద్రాబాద్‌కు "ఎ" స్థాయి ఇవ్వాలని నెహ్రూ అభిప్రాయం వెల్లడించారట. 12 లక్షల జనాభా ఉంటే చాలు ఆనగరం "ఎ" తరగతి నగరము కాగలదు. అయితే హైద్రాబాద్ జనాభా 16-17 లక్షలుంటుందని శ్రీ దుసాజ్ నెహ్రూకు తెలిపారు. "ఎ" గ్రేడ్ నగరంగా హైద్రాబాద్ మార్పబడితే ప్రభుత్వోద్యోగులకు నగరఅలవెన్స్ పెరుగుతుందని, మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రం నుండి గ్రాంట్లు పొందగలదనీ కార్పొరేషన్ నగరం అప్‌గ్రేడింగ్‌నుకోర్తూ తీర్మానించిందనీ శ్రీ దుసాజ్ నెహ్రూకు తెలుపగా అయితే ఇంకా హైద్రాబాద్‌ను "ఎ" గ్రేడ్ నగరంగా చేయనందుకు శ్రీ నెహ్రూ ఆశ్చర్యం ప్రకటించారు.

హైద్రాబాదులో ఉత్పత్తి ఇంజనీరింగులో శిక్షణ తరగతులు

టి. సి. ఎం. నిపుణులచేనిర్వహణ

హైద్రాబాద్, ఫిబ్ర 6

ఇండియా పారిశ్రామికాభివృద్ధికి ముఖ్యమైన ఒక కోర్సును ప్రస్తుతము హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ పరిశ్రమల నుంచి 18 మంది ఇంజనీర్లువచ్చిఉత్పత్తి కార్యక్రమాలు రూపొందించుకోటములోనూ, కర్మాగారాల విస్తరణ విషయాలలోనూ శిక్షణపొందుతున్నారు.

"ప్రొడక్షన్ ఇంజనీరింగు, పరికరాలను డిజైను చేయటములోమౌలిక విషయాలను" నేర్పే ఈకోర్సును నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిలు ఏర్పాటు చేసింది. ఈ కౌన్సిల్ తరపున పని చేస్తున్న ప్రొడక్షన్ ఇంజనీరింగు శిక్షణ నిపుణులు రాబర్టు ఏ. జాక్సన్ ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. శ్రీ జాక్సన్, ఇంకా ఎనమండుగురు పారిశ్రామిక నిపుణులు ఇండియాలోని సాంకేతిక సహకారసంస్థ (టి. సి. ఎం) ద్వారా అమెరికా ప్రభుత్వం పనుపున భారతదేశంలో పనిచేస్తున్నారు.

ఉత్పత్తి, కర్మాగారాల విస్తరణ సమస్యలను పారిశ్రామిక ఇంజనీర్లు స్వయముగా పరిష్కరించుకోగల ఆత్మవిశ్వాసాన్ని కలిగించటానికి ఈ 12 వారాల శిక్షణ కోర్సు ఎంతయినా ఉపయుక్తంగా ఉండగలదని శ్రీ శ్రీ జాక్సన్ చెప్పారు.

వస్తువునమూనావరికరాలతయారీ, యంత్రాల వాటి అనుబంధ పరికరాలు ఎన్నికవంటి ప్రాథమిక విషయాలతో సహా ఉత్పత్తికి సంబంధించిన సమస్త విషయాలను తెలిపే కొన్ని పద్ధతులు గురించి థీరీ క్లాసులలో చెబుతారు.

అయితే కఠినమయిననియమాలను గాక, ఉత్పత్తికి సంబంధించిన సమస్యల విషయంలోనూ, ఫ్యాక్టరీలలో డిజైను మార్పులను గురించి శాస్త్రీయ దృక్పథాన్ని అనుసరించటం జరుగుతుంది. అన్నారు శ్రీ జాక్సన్.

సాంకేతికంగా సాధించబడుతున్న అభివృద్ధి, ఆయా పరిశ్రమల స్వరూప స్వభావాలు, వాటికి గల పెట్టుబడులు పరికరాలు, మనుషులను దృష్టిలో పెట్టుకొని ఉత్తమోత్తమమైన ఉత్పత్తి పద్ధతులను ఎన్నికచేయటం ఈకోర్సుల లక్ష్యం; అన్నారాయన.

పారిశ్రామికోత్పత్తికి వర్తించే యంత్రపరికరాలను గేజింగు, జిగ్గులు, ఫిక్చర్లు, తయారు చేయటములో ఇప్పటి భారత దేశపు పరిస్థితులలో సులభమయిన పద్ధతులు రూపొందించవలసిన అవశ్యకత ఎంతయినా ఉన్నది అన్నారు శ్రీ జాక్సన్. పని తేలికగా ఉండే పరికరాలతో నిపుణులు కాని వారు సైతం పనిచేయవచ్చును. అందువల్ల నిపుణులయిన పనివారు మరి క్లిష్టమయిన పనులు చేయటానికి విలవుతుంది.

ఈ కోర్సు ఏరకం పరిశ్రమకయినా పనికి వస్తుంది కాబట్టి, ఇందులోశిక్షణ పొందిన ఇంజనీర్లు అత్యంత ఆధునికమయిన యంత్ర పరికరాల ఫ్యాక్టరీలలో మాత్రమే గాక పారిశ్రామిక క్షేత్రాలలోని చిన్న చిన్న యూనిట్లలోనూ పనికి వస్తారు. ఈ కోర్సులో శిక్షణపొందే ఇంజనీర్లలో "అయిదు గురు" తమ తమ సొంత ఫ్యాక్టరీలలోని ఇతర ఇంజనీర్లకు ఈ కోర్సులో శిక్షణఇస్తారు.

విజయవాడలో కాంగ్రెసు వజ్రోత్సవాలు

విజయవాడ, ఫిబ్ర 6

కాంగ్రెసు వజ్రోత్సవాల సందర్భములో విజయవాడ పట్టణ కాంగ్రెసు అధ్వర్యాన గవర్నరుపేటలోని అజంతా హోటలు మేడపైనుండి కాంగ్రెస్ ప్రదర్శన కార్యక్రమము నిర్వహించబడినది. సర్దార్ శ్రీ మరుపిళ్ళ చిట్టిగారు ఈ క్రింది విధముగా ప్రసంగించారు:

"ప్రజలు ఉన్నంత కాలము కాంగ్రెసు ఉంటుంది. ప్రజాభిప్రాయ ప్రకటనయే కాంగ్రెసువిధానప్రకటన. 75 సంవత్సరాలలో మితవాద, అతివాద వర్గములమధ్య జరిగిన సంఘర్షణా కాలములో ఆజాద్ మహనీయుడు కొనసాగించిన ఉద్యమాన్ని మహాత్ముడు విస్తృతపరిచి కాంగ్రెసు సందేశాన్ని ప్రజా హృదయములలో అహింసాత్మకంగా ఘనీభవించుట వలననే ఆయన నిర్వహించిన ఉద్యమాలు ప్రజా ఉద్యమాలు అయినవి. క్విట్ ఇండియా ఉద్యమము చరిత్రాత్మకముగా ప్రజలచే నిర్వహింపబడుటకు ప్రజానీకానికి మహాత్మునియందుఉన్న ప్రబల విశ్వాసమే కారణం. అట్టిమహనీయుడు బాపూజీ ప్రవచించిన ఉపదేశముల రూపకల్పనయే నేటి పండిట్జీ ప్రభుత్వ ప్రతిభా ప్రణాళికల స్వరూపము. ప్రణాళిక విజయమే జాతి అభ్యుదయం. కాంగ్రెసు అధ్వర్యాన నిర్వహింపబడే నెహ్రూప్రభుత్వాన్ని బలపరిచి మూడవ పంచవర్ష ప్రణాళికను విజయవంతము చేయుట ద్వారా దారిద్ర్య నిర్మూలనకు దోహదము చేయండని శ్రీ చిట్టిగారు విజ్ఞప్తిచేశారు కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్య గారిలా మాట్లాడారు: మహాత్ముడు ఆశించిన రామరాజ్యానికి స్వరూపమే నేటి పంచాయతీ రాజ్యం. బ్రిటిష్ ప్రభుత్వ కాలములో పంచాయతీలు ఏ కొద్దిమైయున్నను అధికారములూ, ఆదాయమూలేక నామమాత్రావశిష్టంగా యుండేవి. ఈనాడు అట్టుగాక మహాత్ముని పరిపాలనావికేంద్రీకరణ సిద్ధాంతం ప్రాతిపదికగా గ్రామ పంచాయతీలు, సమితులు, జిల్లా పరిషత్తులు మన ప్రభుత్వము ఏర్పాటుచేసి మంచిఆదాయాన్ని కల్పిస్తూ, ప్రభుత్వము ద్వారా అప్పులు గ్రాంటులుమంజూరుచేస్తూ, గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుట ముదావహము. విస్తృతమైన అధికారాలు పంచాయతీలకు యివ్వడము ద్వారా పరిపాలనాబాధ్యతను దఖల్ పరిచినట్లయింది. గ్రామాభ్యుదయానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఈనాడు ప్రభుత్వం కల్పిస్తూ నిజమైన ప్రజా పరిపాలనకు దోహదముచేసింది, భవిష్యత్తులో గ్రామాభ్యుదయ దేశాభ్యుదయ మగుటకు సందేహములేదని పరిపాలనను సుగమం చేసుకొనటానికి అందరి సహకారం అత్యవసరమని విజ్ఞప్తిచేస్తూ ప్రణాళికల విజయానికి తోడ్పడి నెహ్రూ ప్రభుత్వానికి కాంగ్రెసు ద్వారా మద్దతు చేయవలసిన దని ప్రబోధించారు.

అనంతరం శ్రీ శిరిపురపు కోటేశ్వరరావుగారు వివిధ స్వాతంత్ర్య ఉద్యమాలను హేతువాద దృష్ట్యా విపులీకరిస్తూ ప్రణాళికాబద్ధంగాఅభ్యుదయ పథాన సాగిపోవుటకు సోపానము సమాజ నిర్మాణానికి రాజబాటయని ఉద్ఘాటించారు. అజంతా హోటల్ ప్రొప్రైటరు శ్రీ ముప్వా వెంకటేశ్వరరావు గారు వందన సమర్పణ చేశారు.

తర్వాత 5 వ మండల కాంగ్రెసు కమిటీ, యువజన కాంగ్రెసుల అధ్వర్యాన ఇంటిపేటలో జరిగిన కాంగ్రెస్ ప్రబోధ కార్యక్రమమందు శ్రీయుతులు మరుపిళ్ళచిట్టి ఎం.ఎల్.ఏ., శిరిపురపు కోటేశ్వరరావు, చెన్నుపాటి రామకోటయ్య, ముమ్మనేని వంకటరామయ్య గారలు కాంగ్రెసుచరిత్ర, కాంగ్రెసు ప్రభుత్వము అమలుజరిపిన ప్రణాళికలను గూర్చి మాట్లాడారు. శ్రీ కొంగరాపి అప్పారావు వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

ప్రత్యేక ఎయిర్ మెయిల్ కవర్లు జారీ

న్యూఢిల్లీ, ఫిబ్ర 6

1911 ఫిబ్రవరి 18 వ తేదీన మన దేశంలో విమానాల ద్వారా టపాలు చేరవేసేపద్ధతి ప్రవేశ పెట్టబడినది. ఈ పద్ధతి ప్రవేశ పెట్టబడి ఇప్పటికి 50 సంవత్సరాలవుతుంది. కావున 1961 సంవత్సరం ఫిబ్రవరి 18 వ తేదీన విమాన టపా స్వర్ణోత్సవ చిహ్నంగా ప్రత్యేక ఎయిర్ మెయిల్ కవర్లు విడుదల చేయబడుతవి.

ఇంటర్నేషనలు టూరిస్టు క్లబ్

మానుకోట, ఫిబ్ర 6

ఇంటర్నేషనల్ టూరిస్టు క్లబ్ మానుకోటవారు ఏర్పాటుచేసిన అంతర్జాతీయ పత్రికా ప్రదర్శనం "అమెరికా ఖండ" విభాగము యొక్క రెండవ ప్రదర్శనానికి 23-1-1961వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఆహార-వ్యవసాయ-కార్మిక శాఖా మాత్యులు గౌ॥ నూకల రామచంద్రారెడ్డిగారు ప్రారంభోత్సవము గావించారు ప్రారంభోత్సవానికి, డిప్యూటీ కలెక్టర్, తాసీల్దారు పోలీసు ఉన్నతోద్యోగులు మాత్రమే కాక మానుకోట పట్టణ మునిసిపల్ చైర్మన్ శ్రీ కలవల గోపాలరావు బి. ఏ. యల్.యల్.బి, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జితేంద్రరెడ్డి, మరిపెడ బ్లాకు సమితి అధ్యక్షులు శ్రీ సురేంద్ర రెడ్డి, తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రామారావు వరంగల్ జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ వెంకటరెడ్డి మరియు యితర ప్రముఖులు విచ్చేసి ప్రదర్శనాన్ని తిలకించారు.

అమెరికా పత్రికా ప్రదర్శనంలో ప్రదర్శించిన పత్రికలను, యీపారి ఒక నూతన పద్ధతిలో ప్రదర్శించారు. యిటీవలనే అమెరికా అధ్యక్ష ఎన్నికలలో గెలుపొందిన శ్రీ కెనడీ విజయాన్ని ప్రకటించిన 9-12-60వ తేదీగల పత్రికలన్నింటిని ప్రదర్శించారు. ఒకేరోజు వెలువడినపత్రికలను మరియు ఏ వార్తనయితే ప్రముఖంగా ప్రచురించాయో, ఆ వార్త అనగా శ్రీ కెనడీ పదవీ స్వీకారం చేస్తున్న రోజుననే యీ ప్రదర్శనానికి మంత్రి వరేణ్యులచే ప్రారంభోత్సవం చేయించుటద్వారా క్లబ్ వారు ప్రత్యేకతను సమకూర్చుకొనినారు.

ప్రదర్శించబడిన పత్రికలనొకమారు తిలకిస్తే, అమెరికా పత్రికాలోకం ఒకసారి తిరిగివచ్చినట్టు కాగలదు. అమెరికాదేశంలోని వివిధ ప్రాంతాలనుండి ప్రచురించబడే ప్రముఖ పత్రికలన్నీ అసంఖ్యాకముగా ప్రదర్శించబడినవి. కొన్నికొన్ని పత్రికల ప్రచురణ సంఖ్యను గమనిస్తే, నిజమా- కాదా? యన్నంత ఆశ్చర్యముకలుగకమానదు. ఉదాహరణముగా నొకటి రెండు పత్రికల వివరాలను యిచ్చుచున్నాను.

"న్యూయార్క్ టైమ్స్" అనే దైనిక పత్రిక (4) స్థలముల నుండి వెలువడుతుంది. దాని ప్రచురణకాపీల సంఖ్య 21 లక్షలు అలాగే" చికాగో ట్రిబ్యూన్" అనే దైనిక పత్రిక ప్రచురణ సంఖ్య 20 లక్షలు. అమెరికాలో 11 వేలకు పైగా పత్రికలు ప్రచురితమగును- యిందు దినపత్రికల సంఖ్య 1855, వారపత్రికలు 9000 మిగతావి పక్షమాన పత్రికలు.

పత్రికా ప్రదర్శనశాలలో ఒకవైపు క్రొత్తగా ఎన్నికయిన కెనడీ విజయమును సూచించు పత్రికలను, చానెడుయిగా, లోగా "అమెరికా ఖండ" విభాగము యొక్క మొదటి ప్రదర్శనము జరిగిన (27-8-58) రోజు ప్రదర్శింపబడిన "శ్రీ ఐసెన్‌హోవర్" విజయాన్ని ప్రకటించిన పత్రికలను గూడా ప్రదర్శించారు.

అమెరికా పత్రికలనే కాక, వివిధ ఖండాల, వివిధ దేశాలనమాచారమును సంక్షిప్తముగా అందించే "అసంఖ్యాక" పోస్టరు, కరపత్రములు సచిత్ర సమాచార బులిటెను మరియు, భారత యాత్రిక సమాచార శాఖవారి చే ప్రచురించబడిన అనేక అందమయిన-ముఖ్యమైన పత్రికలను ప్రదర్శించి ప్రదర్శనను సుందరము మరియు శోభాయమానముగానూ, ఫలవంతముగానూ చేశారు. అధికారులు, అనధికారులు, పండితులు, విద్యాధికులు విద్యార్థులు, ఆధునికుల బహుళ ప్రశంసల నందుకొన్న యీ పత్రికా ప్రదర్శన నేర్పాటుచేసిన శ్రీ బి. ఎన్. గుప్తగారు అభినందనీయులు.

ప్రదర్శన ప్రారంభోత్సవానంతరం శ్రీ గుప్తగారు, తనకు సహకారములో పత్రికలందుటకు గాను, మద్రాస్‌లోని అమెరికా సమాచార శాఖవారు ప్రత్యేకశ్రద్ధగయికొని, ప్రత్యేక ఏర్పాట్లతో అనగా వామింగ్టన్ నుండి విమానంలో మద్రాసుకు పత్రికలను తెప్పించి, యిక్కడకు పంపు ఏర్పాట్లు గావించినందుకు వారికి ధన్యవాదములు తెలిపారు.

బ్రిటిష్ ఫిలిమ్ సెన్సార్ బోర్డు

బొంబాయి, ఫిబ్రవరి 6

లార్డుహెర్బరు మారిజన్ బొంబాయిలో కేంద్ర ఫిల్ము సెన్సార్లబోర్డు కార్యాలయాలను సందర్శించారు.

బ్రిటిష్ ఫిల్ము సెన్సార్లబోర్డు అధ్యక్షులు లార్డుమారిజన్ భారత ఫిలిం సెన్సార్ బోర్డు తాత్కాలిక అధ్యక్షులు శ్రీ డి. ఎల్. కొఠారీతో సంప్రదింపులు జరిపారు. దరిమిలాను బోర్డు సభ్యులను సలహాదార్ల బృందాన్ని ఆయన కలుసుకున్నారు. బ్రిటన్ భారత దేశాలలో సెన్సార్షిప్ సమస్యలను గురించి వారు ఒకరి అభిప్రాయాలను ఒకరు తెలుసుకున్నారు.

పత్రికా విలేఖరుల రాష్ట్ర దర్శన యాత్ర

అభివృద్ధి కార్యకలాపాల ప్రత్యక్ష పరిశీలనకు తొలిజట్టు ప్రయాణం

హైద్రాబాద్, ఫిబ్రవరి 6

రాష్ట్రంలోని ప్రధానమయిన ప్రాజెక్టులను సందర్శించే నిమిత్తమై పన్నెండు మంది పత్రికా విలేఖరులు గల ఒక బృందం ఈ రాత్రే హైద్రాబాదు నుండి బయలుదేరింది. రేపు విజయవాడలో మరో నలుగురు విలేఖరులు వీరిని కలుస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యాన జరుగుతున్న యీ పర్యటనలో విలేఖరుల ప్రయాణ సౌకర్యానికి రైలు, విమానం, ఐస్సు యేర్పాట్లు చేయబడినవి.

బయలుదేరబోయే ముందు రాష్ట్ర ప్రణాళికలు, సమాచారశాఖా మంత్రి విలేఖరులకు క్రింది సందేశాన్ని ఇచ్చారు.

గత సంవత్సరం సమాచార పౌర సంబంధాల శాఖపునర్వ్యవస్థీకరణ గురించి నార్ల వెంకటేశ్వరరావు కమిటిసూచించిన ముఖ్యసిఫార్సులపై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించటమే గాక, ప్రభుత్వం మరికొన్ని నిర్ణయాలను కూడా ప్రకటించింది. పత్రికలకు వార్తలు పంపేముందు ముఖ్యమయిన ప్రాజెక్టుల గురించి సమగ్రమయిన సమాచారం తెలియడానికిన్ని ప్రభుత్వ ఇబ్బందులను కూడా అక్కడ పరిస్థితులను చూసిన మూలకంగా అర్థంచేసుకుని సామఖూతి వ్యక్తపరచడానికి వీలుగా ప్రధానమయిన ప్రాజెక్టులకు అప్పుడప్పుడూ రాష్ట్రంలోని విలేఖరులను తీసుకెళ్ళాలనేది ఆనిర్ణయాలలో ఒకటి. ఆ నిర్ణయానికనుగుణంగా, తొలిజట్టు యీ రోజు బయలుదేరుతూండటం నాకు ఆనందంగా వున్నది. ప్రస్తుతానికి యీపర్యటన స్థానికంగా పనిచేస్తున్న విలేఖరులకు మాత్రమే పరిమితము చేయడం సమంజసమని భావించటం జరిగింది. మున్ముందు ఇతర రాష్ట్రాల సంపాదకులకు, విలేఖరులకు కూడా ఇలాంటి అవకాశాలు కల్పించటం సాధ్యపడవచ్చు. ఈతొలి పర్యటనలో హైద్రాబాదు విలేఖరులు పన్నెండుమంది, విజయవాడనుంచి నలుగురు తీసుకోబడినారు. మరికొద్ది కాలం పోయాక ఇతరజిల్లాలలో పనిచేస్తున్న విలేఖరులకుఇలాంటిపర్యటన ఏర్పాటు చేయాలని సంకల్పం. ఈపర్యటన 2 దశలలో ముగుస్తుంది. మొదట ఏడు దినాలలో విజయవాడవిగాఖపట్నం,అరకు, మాచ్‌ఖండ్‌లుచూసివచ్చి, రెండు రోజులవ్యవధితర్వాత మరలనాగార్జున సాగరం, శ్రీశైలం, గిద్దలూరు, కర్నూలు తుంగభద్ర ప్రాజెక్టులను ఏడురోజులలో చూడటంతో ఆఖరవుతుంది. కొన్ని ప్రాజెక్టులపని చురుకుగా సాగుతూ, అప్పుడే వాటిమూలంగా ప్రజలు లాభం పొందటం, మరికొన్ని ప్రాజెక్టులపని ప్రాథమిక దశలలో వుండటం మీకు తెలిసిన విషయమే. ప్రాజెక్టులపై పని ఏవిధంగా జరుగుతోందీ ప్రత్యక్షంగా చూసి తెలుసుకునేందుకువిలేఖరులకుసాధ్యమైన సౌకర్యాలన్నీ సమకూర్చబడినాయి ఎక్కడికక్కడ పూర్తిసమాచారం అందజేయవలసిందిగా అధికార్లను కోరటం జరిగింది. వీటితోపాటు ఈపర్యటనలో విలేఖరులు ప్రారిశ్రామికంగానూ, వినోదయాత్రల కనువయిన ముఖ్యమైన ప్రాంతాలను కొన్నిటిని చూడగలుగుతారు కూడా."

రాకపోకలు

కస్తూరిబా జాతీయ స్మారక నిధి సంస్థ రాష్ట్ర ప్రతినిధి శ్రీమతి జ్ఞానకుమారి పౌడా ట్రస్టు ధర్మకర్తలు, ప్రతినిధులు సంయుక్త సమావేశంలో పాల్గొనడానికి యిక్కడనుంచి బొంబాయి వెళ్ళారు. అక్కడ జరిగే సమావేశంలో సమగ్ర కార్యక్రమం రూపొందించబడగలదని భావించబడుచున్నది.

బేసిక్ విద్యావారం

సూర్యాపేటలో

నల్లగొండ, ఫిబ్రవరి 6

ప్రాతిపదిక విద్యావారం సూర్యాపేటలో స్థానిక ప్రాతిపదిక విద్య శిక్షణాసంస్థ ఆధ్వర్యాన యిటీవల జరుపబడింది. పట్టణ మునిసిపల్ చైర్మన్ డా. శ్రీ నివాసస్వామి వారోత్సవాలను ప్రారంభించారు. అక్కడ బేసిక్ ట్రైయినింగ్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్. బి. రాములు సభకు వచ్చిన అతిథులకు స్వాగతం చెప్పారు. ఉత్సవాల సమయంలో శిక్షణా సంస్థలో యేర్పాటు చేయబడ్డ వస్తు ప్రదర్శనాన్ని జిల్లా అభివృద్ధి శాఖాధికారి శ్రీ గోపినాథ్ ఆవిష్కరించారు.

సప్తాహసందర్భంలో బేసిక్ ట్రైనింగ్ విద్యార్థులు చిల్కూరుగూడా పిల్లలమర్రి లాంటి పరిసర పల్లెలకువెళ్ళి పారిశుధ్యాది కార్యక్రమాలు చేసి చూపారు.

శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి హఠాన్మృతి

తెలంగాణా ప్రముఖ సాంఘిక వైజ్ఞానిక కార్యకర్త

(మా. వి.)

హైద్రాబాదు, ఫిబ్ర 6

తెలంగాణా ప్రముఖ సాహిత్య సేవకుడు, విజ్ఞానశీలి, స్నేహపాత్రుడు దేశోద్ధారక గ్రంథ మాలా విశ్వాహకుడు అయిన శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి (48) గతరాత్రి హృద్రోగంవలన హఠాత్తుగా మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాము.

శ్రీ ఆళ్వారుస్వామి తెలంగాణ జాగృతికి కృషిచేసిన ప్రముఖుల్లో ఒకరు. ఆంధ్ర మహాసభలోను, తొలి రోజుల్లో గోలకొండ పత్రికలోను ఆయన కార్యకర్తగా పనిచేశారు. తరువాత ఆంధ్రమహాసభలోనికమ్యూనిస్టు వర్గంతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో కూడా ప్రముఖ పాత్ర వహించారు. ఇటీవలగా ఆయన పార్టీ ప్రమేయం పెట్టుకోకుండా సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో కృషి చేస్తూ గాంధేయవాదిగా వ్యవహరిస్తున్నారు. దేశోద్ధారక గ్రంథమాలను స్థాపించి ఎన్నో వైజ్ఞానిక సాహిత్య రాజకీయ గ్రంథాలను ప్రచురించారు. ప్రపంచంలో లభ్యమౌతుండే పత్రికలను, గ్రంథాలను వీలున్నంతవరకూ సేకరించి ఒక రిఫరెన్స్ గ్రంథాలయాన్నికూడాఆయన మారేడుపల్లిలో ని